జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి సోమవారం 17 ఫిబ్రవరి 2025 సంపుటి : 17 సంచిక : 290 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



# అన్నదాతకు సున్నం

## ప్రతి రైతుకు రూ.20 వేలు పెట్టుబడి సాయం ఇస్తామని కూటమి హామీ



- ఆ మేరకు 53.58 లక్షల మంది రైతులకు రూ.10,717 కోట్లు జమ చేయాలి
- అధికారంలోకి వచ్చాక పీఎం కిసాన్‌తో కలిపి ఇస్తామని వెల్లడి
- ఆ లెక్కనైనా ఈపాటికి రూ.7,502 కోట్లు ఇవ్వాలి
- కేంద్రం రెండు విడతల పీఎం కిసాన్ సాయం విడుదల
- మూడో విడత సాయానికీ కేంద్రం సిద్ధం
- ఇప్పటికీ పైసా విదల్చని రాష్ట్ర ప్రభుత్వం
- మార్గదర్శకాలు కూడా రూపొందించని చంద్రబాబు సర్కారు

3

## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర..



- బీజేపీ లెజిస్లేటివ్ పార్టీ సమావేశం ఫిక్స్
- ఢిల్లీ కొత్త సీఎం ఖరారు నేడే!
- రేసులో ముందున్న యువనేత
- ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోన్న హైకమాండ్

## భారత్‌కు అమెరికా భారీ షాక్!


- భారత్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటన
- అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ శాఖ ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహణలో ఉంది
- ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు.



## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

మా సీఎం చంద్రబాబు నూతన పాలసీని తీసుకొచ్చారు

దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలతో మంత్రి సవిత



**న్యూఢిల్లీ**

ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ భారత్ టెక్స్-2025 కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదివారం పలువురు దేశ, విదేశ పారిశ్రామిక వేత్తలను కలిశారు. చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించాలన్న లక్ష్యంతో పాటు పెట్టుబడుల కోసం కేంద్ర ప్రభుత్వం భారత్ టెక్స్-2025 ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి భారత మండపంలో ప్రధాన నరేంద్ర మోడి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత పలువురు పారిశ్రామిక వేత్తలను కలిశారు. రాష్ట్రంలో చేనేత రంగ అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు తీసుకుంటున్న చర్యలు గురించి వివరించారు. ఇటీవలే నూతన టెక్స్ టైల్స్ - మిగతా 3లో



## కూలిన బతుకులు!

- 42 మంది కార్మికులను చిదిమేసిన బంగారు గని
- ఆఫ్రికా దేశం మాలిలో దుర్ఘటన
- ఒక్కసారిగా విరిగిపడిన కొండచరియలు
- తప్పించుకునేలోపే మృత్యువాత పడిన కార్మికులు

# ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే

- ఎమ్మెల్సీ ఎన్నికలపై సీఎం చంద్రబాబు సమీక్ష
- కూటమి నేతలకు ఏం చెప్పారంటే..
- కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలి
- 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలి
- కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలి



**అమరావతి:**

ఫిబ్రవరి 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించేలా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన స్ట్రైక్ రేట్ రిపీట్ అవ్వాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఎన్నిక పరీక్షవంటిదేనని, కూటమి అభ్యర్థులు విజయం సాధించేలా ప్రతిఒక్కరూ కష్టపడాలని సూచించారు. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమిని రాష్ట్ర ప్రజలు గెలిపించారని, ఆ దిశగా ఇప్పుడూ ముందుకెళ్లాలని కోరారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం కోసం మూడు పార్టీల అభ్యర్థులూ కలిసికట్టుగా పనిచేయాలి. క్షేత్రస్థాయిలో సమన్వయం చేసుకోవాలి. - మిగతా 3లో


# అమ్మ ఆస్తులు.. పూర్తయిన అప్పగింతలు



**బెంగళూరు :** తమిళనాడు మాజీ సీఎం, ప్రముఖ సినీ నటి జయలలితకు సంబంధించిన ఆస్తులు, ఆస్తి పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అందించే ప్రక్రియ శనివారం పూర్తయిందని కర్ణాటక ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కిరణ్ జవళి వెల్లడించారు. ఈ కేసు విచారణకు ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు, ఆస్తులను భద్రపరచడంతోపాటు సిబ్బంది నియామకం తదితర అంశాలకు సంబంధించి తమిళనాడు ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.13 కోట్లు కర్ణాటకకు అందాయని తెలిపారు. జయలలితకు చెందిన 27 కిలోల బంగారంతోపాటు వజ్రాభరణాల్లో 1.5 కిలోల పుత్తడి కత్తి సైతం ఉందని వివరించారు. ఇక పొలాలు, నివాసాలకు సంబంధించిన దస్తావేజులతోపాటు11,300 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీలు, 8 వీసీఆర్‌లు, 740 జతల పాదరక్షలు, 610 వెండి వస్తువులు, 27 కిలోల బంగారు ఆభరణాలు ఆ జాబితాలో ఉన్నాయని వివరించారు. 7,040 గ్రాముల 468 వజ్రఖచిత బంగారు ఆభరణాలతో కలిపి మొత్తం 1606 వస్తువులను ట్రంకు పెట్టెల్లో తమిళనాడు ప్రభుత్వానికి అప్పగించామని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైందని చెప్పారు. శనివారానికి ఆ రాష్ట్ర అధికారులు సరిచూసుకోవడంతో న్యాయసంబంధ వ్యవహారం పూర్తయిందని తెలిపారు. తమిళ ప్రజల ఆరాధ్య దైవం అమ్మగా జయలలిత ఖ్యాతి పొందారు. 2016 డిసెంబర్‌లో ఆమె తీవ్ర అనారోగ్యంతో చెన్నై అపోలో ఆసుపత్రిలో మరణించారు. అయితే పలుమార్లు తమిళనాడు ముఖ్యమంత్రిగా పని చేశారు. అక్రమాస్తుల కేసులో ఆమె జైలుకు సైతం వెళ్లారు. ఆమె పాలనలో ఈ కేసులపై ప్రభావం చూపే అవకాశముందని డీఎంకే భావించింది. అందులో భాగంగా ఈ కేస్ను కర్ణాటకలోని పరప్పన్ అగ్రహారానికి బదిలీ చేశారు. నాటి నుంచి ఈ కేసు అంతా అక్కడి న్యాయ స్థానంలోనే సాగింది. అయితే జయలలిత ఆస్తులు తమకు చెందాలంటూ.. ఆమె వారసులం తామేనంటూ పలువురు బంధువులు న్యాయస్థానాన్ని సైతం ఆశ్రయించారు. కానీ జయలలిత ఆస్తులు తమిళనాడు ప్రభుత్వానికి చెందాలంటూ న్యాయస్థానం స్పష్టమైన తీర్పు వెలువరించింది. ఈ నేపథ్యంలో పరప్పన్ అగ్రహారంలోకి న్యాయ స్థానంలో ఉన్న ఆమెకు సంబంధించిన స్థిర, చర ఆస్తులకు.. ఆరు ట్రంక్ పెట్టెల మధ్య తమిళనాడు అధికారులకు.. కర్ణాటక న్యాయ స్థానం.. ఆ రాష్ట్ర ఉన్నతాధికారుల సమక్షంలో అందజేశారు. భారీ భద్రత నడుమ జయలలిత ఆస్తులను తమిళనాడుకు తరలించారు.

## రైళ్లు రద్దు కాలేదు, ప్లాట్‌ఫాం మార్చలేదు...

# తొక్కిసలాటపై రైల్వే శాఖ వివరణ




**న్యూఢిల్లీ:** రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగి 18 మంది ప్రయాణికులు మరణించానికి దారితీసిన కారణాలపై భిన్న కథనాలు వినిపిస్తుండటంపై రైల్వే శాఖ వివరణ ఇచ్చింది. ఏ ఒక్క రైలును రద్దు చేయలేదని, ఫ్లాట్‌ఫాం మారుస్తున్నట్టు ఎలాంటి ప్రకటన కూడా చేయలేదని తెలిపింది. ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్ ఎక్కేందుకు 14వ నెంబర్ ఫ్లాట్‌ఫాం మీదకు భారీ సంఖ్యలో ప్రయాణికులు గుమిగూడటంతో ఊహించని విధంగా తొక్కిసలాట చోటుచేసుకుందని నార్తరన్ రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ తెలిపారు. "షెడ్యూల్డ్ రైళ్ల ఫ్లాట్‌ఫాంలను మారుస్తూ మేము ఎలాంటి ప్రకటన చేయలేదు. రైళ్లను కూడా రద్దు చేయలేదు. నిజానికి రద్దీకి అనుగుణంగా సాయంత్రం సమయంలో 5 నుంచి 6 ప్రత్యేక రైళ్లు కూడా వేశాం" అని ఉపాధ్యాయ్ తెలిపారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌కు పెద్దఎత్తున ప్రయాణికులు తరలివస్తుండటంతో ఢిల్లీ నుంచి ప్రయాగరాజ్‌కు 350 నుంచి 400 రైళ్లు నడుపుతున్నామని చెప్పారు. అయితే ప్రమాద (తొక్కిసలాట) సమయంలో పెద్ద సంఖ్యలో ప్రయాణికులు ఫ్లాట్‌ఫాం 14 నుంచి 12కు ఫుట్‌బ్రిడ్జి మీదుగా కదులుతుండటంతో అనూహ్యంగా తొక్కిసలాట చోటు చేసుకుందన్నారు. కాగా, ఫ్లాట్‌ఫాం 14, 15కు దారితీసే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మెట్ల మీద నుంచి ఒక ప్రయాణికుడు జారి పడటం, వెనుకనున్న వాళ్లు అతనిపై పడటంతో ఒక్కసారిగా పరిస్థితి అదుపుతప్పిందని, ఘోర విషాదం చోటుచేసుకుందని రైల్వే అధికారులు తెలిపారు. రైళ్లు బయలుదేరడంలో జరిగిన జాప్యం, ప్రతి గంటకు 1,500 టిక్కెట్ల అమ్మకాలతో రైల్వేస్టేషన్ వద్ద విపరీతమైన రద్దీ నెలకొని ప్రయాణికుల్లో గందరగోళం నెలకొన్నట్టు మరికొన్ని వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు, తొక్కిసలాట ఘటనపై అత్యున్నత స్థాయి దర్యాప్తునకు రైల్వే శాఖ ద్విసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. వెంటనే రంగంలోకి దిగిన కమిటీ రైల్వే స్టేషన్‌లోని సీసీటీవీ ఫుటేజ్‌లను, ఇతర డాక్యుమెంట్లను పరిశీలిస్తోంది. త్వరలోనే నివేదికను సమర్పించనుంది. దీనితో పాటు మృతుల కుటుంబాలకు రైల్వే శాఖ రూ.10 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.2.5 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.1 లక్ష చొప్పున పరిహారం ప్రకటించింది.

# భారత్‌కు అమెరికా భారీ షాక్!

భారత ప్రధాని నరేంద్రమోదీ అమెరికా పర్యటన అలా ముగించి ఇలా వచ్చారో లేదో.. భారత్‌కు ట్రంప్ భారీ షాకిచ్చారు. భారత్, బంగ్లాదేశ్‌తో పాటు ప్రపంచంలోని పలు దేశాలకు అందించే మిలియన్ డాలర్ల నిధుల్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ శాఖ బాధ్యతలను ప్రపంచ కుబేరుడు ఎలోన్ మస్క్ నిర్వహిస్తున్నారు. ఎలోన్ మస్క్ సూచన మేరకు ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రధాని మోదీ గతవారం అమెరికాలో పర్యటించారు. పర్యటన సమయంలో ఇద్దరు నేతలు అమెరికా-భారత్ సంబంధాలను బలోపేతం చేసేలా ముఖ్యమైన ప్రకటనలు చేశారు. ఈ తరుణంలో ట్రంప్ నేతృత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి కేటాయించే 21 మిలియన్ల డాలర్లను, బంగ్లాదేశ్ రాజకీయాల్ని బలోపేతం చేసేందుకు ఉద్దేశించిన 29 మిలియన్ల డాలర్ల మొత్తాన్ని తగ్గించాలని అమెరికా నిర్ణయించినట్లు ఎలోన్ మస్క్ ప్రభుత్వ సామర్థ్య విభాగం డోజ్ ఆదివారం ప్రకటించింది. ఇదే విషయాన్ని డోజ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, డొనాల్డ్ ట్రంప్‌ని ప్రధాని మోదీని కలిసిన కొద్ది రోజులకే ఈ ప్రకటన రావడం గమనార్హం. మరోవైపు బంగ్లాదేశ్‌లో, రాజకీయ స్థిరత్వాన్ని పెంపొందించడానికి, ప్రజాస్వామ్య పాలనను మెరుగుపరచడానికి రూపొందించిన కార్యక్రమంలో భాగంగా అమెరికా ఆదేశానికి 29 మిలియన్ డాలర్లను కేటాయిస్తుండేది. తాజాగా ఆ నిధుల కేటాయింపుల్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేసింది. హింసాత్మక నిరసనల మధ్య షేక్

ANNOUNCEMENT TO THE SHAREHOLDERS OF

**MIZZEN VENTURES LIMITED**

(Formerly known as Jyothi Infraventures Limited) ("MVL"/ "TARGET COMPANY" / "TC")
(Corporate Identification No. L70200TG1995PLC019867)
Registered Office: Flat No 704, D Block Tower A, Aparna heights, Kondapur Main Road, Laxmi Nagar, Kondapur, K. V. Rangareddy, Serilingampally, Telangana, India, 500084;
Phone No.: +91- 8639410322; Email id: cs@jyothiinfra.com; Website: www.jyothiinfra.com

This Advertisement is being issued by Navigant Corporate Advisors Limited, on behalf of Mr. Sandeep Dsilva ("Acquirer-1"), Mr. Anil Anand Khot ("Acquirer-2"), Mr. Nimesh Sahadeo Singh ("Acquirer-3"), Mr. Chetan Mehrotra ("Acquirer-4"), Mr. Rajiv Jaisukhlal Vaghani ("Acquirer-5") and Mr. Hiren Kishor Deshpande ("Acquirer-6") (Acquirer-1, Acquirer-2, Acquirer-3, Acquirer-4, Acquirer-5 and Acquirer-6 hereinafter collectively referred to as the "Acquirers") in respect of Open Offer ("**Offer**") for the acquisition up to 57,21,300 Equity Shares of Rs. 10/- each representing 26.01% of the expanded equity and voting share capital of the Target Company. The Offer Opening Public Announcement pursuant to Detailed Public Statement ("**DPS**") and the Public Announcement ("**PA**") made by the Acquirers have appeared in Financial Express - English Daily (all editions); Jansatta - Hindi Daily (all editions); Pratahkaal - Marathi Daily (Mumbai edition); Prajajyothi - Telugu Daily – (Rangareddy -Telangana edition) on 06th February, 2025.

1. Acquirers have completed the dispatch of the Physical Letter of Offer on 30th January, 2025 to such shareholders whose email addresses were not registered with Target Company pursuant to regulation 18(2) of the Securities and Exchange Board of India (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011, as amended **("SEBI (SAST) Regulations")**
2. Various Letter of Offers are returning undelivered. Hence it is to be reiterated that copy of the LOF is also available on the website of Securities and Exchange Board of India (SEBI), www.sebi.gov.in and also on the website of Manager to the Offer, www.navigantcorp.com.
3. Shareholders who have not received the Letter of Offer can tender the shares in accordance with procedure described in clause 9.15 on 35 of Letter of Offer, which is reproduced as below:

**Procedure for Tendering the Shares in case of Non-Receipt of the Letter of Offer:**

Persons who have acquired equity shares but whose names do not appear in the register of members of the Target Company on the Identified date, or those who have not received the letter of offer, may also participate in this Offer. A shareholder may participate in the Offer by approaching their broker and tender Equity shares in the Open Offer as per the procedure mentioned in this Letter of Offer or in the Form of Acceptance-cum-Acknowledgement. The Letter of Offer along with Form of Acceptance-cum-Acknowledgement will be dispatched to all the eligible shareholders of the Target Company as on the Identified date. In case of non-receipt of the Letter of Offer, such eligible shareholders of the Target Company may download the same from the SEBI website (www.sebi.gov.in) or BSE website (www.bseindia.com) or Merchant Banker website (www.navigantcorp.com) or obtain a copy of the same from the Registrar to the Offer on providing suitable documentary evidence of holding of the Equity shares of the Target Company. Alternatively in case of non-receipt of the Letter of Offer, shareholders holding shares may participate in the Offer by providing their application in plain paper in writing signed by all shareholder, stating name, address, number of shares held, client Id number, DP name, DP ID number, number of shares tendered and other relevant documents such as physical share certificates and Form SH-4 in case of shares being held in physical form. Such Shareholders have to ensure that their order is entered in the electronic platform to be made available by the BSE before the closure of the Offer.

Capitalized terms used in this announcement, but not defined, shall have the same meaning assigned to them in the PA, DPS and LOF.

**ISSUED BY MANAGER TO THE OFFER FOR AND ON BEHALF OF THE ACQUIRERS**

Navigant
Reinventing Business

**NAVIGANT CORPORATE ADVISORS LIMITED**
804, Meadows, Sahar Plaza Complex, J B Nagar, Andheri Kurla Road, Andheri East, Mumbai - 400059.
Tel No. +91 22 4120 4837 / 4973 5078
**Email id:** navigant@navigantcorp.com
**Website:** www.navigantcorp.com
**SEBI Registration No:** INM000012243
**Contact person:** Mr. Sarthak Vijlani

**Place : Mumbai**
**Date : February 14, 2025**

## ఈ తప్పు మరో చోట జరగకూడదు.. ఢిల్లీ తొక్కిసలాట తర్వాత ఆ పని చేస్తున్న రైల్వే శాఖ..

ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ఎంతమంది తమ అయినవారిని కోల్పోయారో తెలియదు. ప్రస్తుతం, తొక్కిసలాట ఎలా జరిగింది. ఏ నిర్లక్ష్యం వల్ల ఈ దుర్ఘటన జరిగిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తొక్కిసలాటలో ఉన్న వారిలో 90 శాతం మంది మహా కుంభమేళా కోసం ఢిల్లీ నుంచి ప్రయాగ్‌రాజ్‌కు వెళ్తున్న వారే. ఇప్పటికే మహాకుంభమేళా చుట్టుపట్ల వేలాది వాహనాలు నిలిచిపోయాయి. 15 నిమిషాలు వెళ్లాల్సిన దూరానికి కూడా దాదాపు 3 గంటలు పడుతోంది. ఇంత ట్రాఫిక్ ఉన్నప్పటికీ భక్తుల రద్దీ పెరుగుతుందే తప్ప తగ్గటం లేదు. త్రివేణి సంగమంలో భక్త సంద్రాన్ని నియంత్రించేందుకు యూపీ ప్రభుత్వం ఒక పక్క చర్యలు తీసుకుంటుంటే, మరో పక్క రైల్వే శాఖ కూడా అప్రమత్తమైంది. గత నెల జనవరి 13న ప్రారంభమైంది మహాకుంభమేళాలో ఇప్పటివరకూ 50 కోట్లకు పైగా భక్తులు పుణ్యస్నాలు చేశారు. ఫిబ్రవరి 26 చివరిరోజు కావడంతో ప్రయాగ్‌రాజ్‌కు జనప్రవాహం ఆగటం లేదు. వేలాది వాహనాలు త్రివేణి సంగమం వైపు కదలుతున్నాయి. దీంతో ప్రయాగ్‌రాజ్ పొరుగు నగరాల్లోనూ భారీ ట్రాఫిక్ నెలకొంది. ప్రయాగ్‌రాజ్ సరిహద్దులో ఉన్న మధ్యప్రదేశ్‌లోని రేవాలో కూడా వాహనాల సంఖ్య గత 24 గంటల్లో విపరీతంగా పెరిగింది.

## కూలిన బతుకులు!



ఓ బంగారు గని కుప్పకూలిన ఘటన ఆఫ్రికా దేశం మాలిలో చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో 42 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మాలి దేశంలోని తూర్పు ప్రాంతంలో ఉన్న ఈ గని కొందరు చైనా జాతీయులు నిర్వహణలో ఉంది. ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడడంతో కార్మికులు తప్పించుకోలేకపోయారు. కొన్ని రోజుల వ్యవధిలోనే మాలి దేశంలో జరిగిన రెండో ప్రమాదం ఇది. గత నెల 29న కౌలికోరో ప్రాంతంలో ఉన్న ఓ బంగారు గని కూలిపోయిన ఘటనలోనూ ప్రాణనష్టం జరిగింది. మాలి దేశం ఆఫ్రికాలోని మూడో అతి పెద్ద బంగారం ఉత్పత్తిదారుగా ఉంది. ఇక్కడి జనాభాలో 10 శాతం కంటే ఎక్కువమంది గనులపై ఆధారపడి మనుగడ సాగిస్తున్నారు. గతేడాది కూడా మాలిలో ఓ బంగారు గని కుప్పకూలి 70 మంది మృత్యువాతపడ్డారు. ఇక్కడి గనుల్లో చాలా వరకు అనుమతులు లేనివే ఉంటాయని తెలుస్తోంది.

## మహాకుంభమేళాపై లాలూ ప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు




**న్యూఢిల్లీ:** మహాకుంభమేళాపై ఆర్జేడీ అధినేత లాలూప్రసాద్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'మహాకుంభమేళాకు అసలేమైనా అర్థం..పర్థం ఉందా..?అది ఓ అర్థం లేని వ్యవహారం' అని లాలూ అన్నారు. న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో జరిగిన తొక్కిసలాటలో 18 మంది దుర్మరణం చెందడం దురదృష్టకరమని వ్యాఖ్యానించే సందర్భంలో లాలూ మహా కుంభమేళాపై ఈ వ్యాఖ్యలు చేశారు. రైల్వేశాఖ విఫలమవడం వల్లే న్యూఢిల్లీ రైల్వేస్టేషన్‌లో తొక్కిసలాట జరిగిందన్నారు. రైల్వే మంత్రి దీనికి పూర్తిగా బాధ్యత వహించాల్సిందేనన్నారు.అయితే మహాకుంభమేళాపై లాలూ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ నేతలు విరుచుకుపడుతున్నారు. ఈ వ్యాఖ్యలు హిందువులపై ఆర్జేడీ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని బీహార్ బీజేపీ చీఫ్ మనోజ్‌శర్మ అన్నారు. బిహార్ ఎన్నికలు వస్తున్న వేళ ఓ వర్గం వారిని బుజ్జగించేందుకే లాలూ మహాకుంభమేళాను టార్గెట్ చేశారని శర్మ మండిపడ్డారు.

## ఢిల్లీ కొత్త సీఎంపై నిరీక్షణకు తెర



న్యూఢిల్లీ:ఢిల్లీ కొత్త సీఎం ఎవరన్నదానిపై సస్పెన్స్‌కు తెరపడనుంది. సీఎం పేరును సోమవారం(ఫిబ్రవరి17) జరిగే బీజేపీ కీలక నేతలో భేటీలో ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ సీఎంగా ఎవరిని నిర్ణయించాలన్నదానిపై బీజేపీ హైకమాండ్ ఇప్పటికే చర్చోపచర్చలు సాగిస్తోంది. దీనిపై పార్టీ ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే సీఎం ఎవరన్నది బయటికి పొక్కకుండా బీజేపీ నేతలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.ఈ విషయంపై ఎవరూ నోరు విప్పకుండా అధిష్టానం స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు చెబుతున్నారు.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌పై విజయం సాధించిన పర్వేష్‌వర్మకే ఢిల్లీ సీఎంగా ఎక్కువ అవకాశాలున్నాయన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. పర్వేష్‌వర్మతో పాటు ఢిల్లీ మాజీ ప్రతిపక్షనేత విజేందర్‌గుప్తా, ఢిల్లీ బీజేపీ మాజీ చీఫ్ సతీష్ ఉపాధ్యాయ,ఢిల్లీ బీజేపీ జనరల్ సెక్రటరీ ఆశిష్ సూద్,ఆర్‌ఎస్‌ఎస్ నేత జితేంద్ర మహాజన్ పేర్లు సీఎం రేసులో పరిశీలనలో ఉన్నాయి. కాగా, ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీపార్టీపై బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ గెలుపుతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ అధికారం చేపట్టనుంది. కాగా, ఢిల్లీ సీఎం ఎవరనే సస్పెన్స్‌కు మరో 2-3 రోజుల్లో తెరపడే అవకాశం ఉందని బీజేపీ ఎంపీ యోగేంద్ర చందోలియా శనివారంనాడు తెలిపారు. ఒకటి రెండ్రోజుల్లో కీలకమైన పార్లమెంటరీ సమావేశం జరుగుతుందని, అనంతరం దీనిపై స్పష్టత వస్తుందని తెలిపారు. దాదాపు 27 ఏళ్ల నిరీక్షణకు తెరపడి ఫిబ్రవరి 5న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయకేతనం ఎగురవేసింది. 70 అసెంబ్లీ స్థానాల్లో 48 స్థానాలను బీజేపీ గెలుచుకోగా, గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేని హవా సాగించిన ఆమ్ ఆద్మీ పార్టీ కేవలం 22 స్థానాలకే పరిమితమైంది. ఆ పార్టీ ఛీఫ్ అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు పలువురు కీలక నేతలు ఓటమి చవిచూడగా, మాజీ ముఖ్యమంత్రి అతిషి మాత్రం తన సీటును నిలబెట్టుకున్నారు.

## బెంగళూరులో దారుణం.. టోల్‌గేట్ వద్ద అరాచకం!

**బెంగళూరు:** కర్ణాటకలోని బెంగళూరులో దారుణ ఘటన చోటుచేసుకుంది. టోల్‌గేట్ వద్ద ఓ వ్యక్తిని కారు కొంత దూరం లాకెళ్లి పడేశారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇక, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. వివరాల ప్రకారం.. కర్ణాటకలోని నెలమంగళలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. టోల్‌బూత్ వద్ద ఇద్దరు వ్యక్తుల మధ్య వాగ్వాదం జరిగింది. టోల్‌గేట్ వద్ద ఓ కారును మరో కారు ఓవర్ టేక్ చేయడంతో సదరు కారులో? వ్యక్తి.. ముందుకు వచ్చి కారులో ఉన్న వ్యక్తిని ప్రశ్నించారు. దీంతో, టోల్‌బూత్‌లో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ముందు కారులో డ్రైవింగ్ చేస్తున్న వ్యక్తి ఆవేశంతో రగిలిపోయాడు. ఈ క్రమంలోనే కారు స్టార్ చేసి.. వాగ్వాదానికి దిగిన వ్యక్తి కాలర్ పట్టుకుని కారును ముందుకు నడిపాడు. ఆ తర్వాత కారు ఆ వ్యక్తిని దాదాపు 50 మీటర్ల దూరం కారు ఈడ్చుకెళ్లింది. కొంత దూరం వెళ్లాక అతడిని వదిలిపెట్టడంతో ఆయన కిందపడిపోయాడు. కారు డ్రైవర్ మాత్రం ఆగకుండా వెళ్లిపోయాడు. ఇక, దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

# స్మార్ట్ సిటీగా నెల్లూరు.. మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు

నెల్లూరు: నెల్లూరు నగరాన్ని క్లీన్ సిటీగా మారుస్తామని మంత్రి నారాయణ తెలిపారు. నెల్లూరు నగర అభివృద్ధిపై మంత్రి నారాయణ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇవాళ(ఆదివారం) నెల్లూరులో మంత్రి నారాయణ పర్యటించారు. నెల్లూరు నగరంలోని 5వ డివిజన్ ఎస్వీఆర్ పార్కు, 14వ డివిజన్ మాగుంట సుబ్బరామిరెడ్డి ఉద్యానవనంలో జిమ్ ఎక్విప్మెంట్‌ను నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు.

**పార్కుల్లో మౌలిక వసతులు కల్పిస్తాం..**

ప్రజల ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తూ నెల్లూరు పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటు చేశామని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని 54 డివిజన్లలో అన్ని పార్కుల్లో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అన్ని పార్కుల్లో మౌలిక వసతులు కల్పించి అందరికీ అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. జాకీర్ హుస్సేన్ నగర్ ఎస్వీఆర్ పార్క్‌లో రూ.40 లక్షలతో జిమ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుకు నేడు శ్రీకారం చుట్టామని మంత్రి నారాయణ చెప్పారు. నెల రోజుల్లో ఈ పనులన్నీ పూర్తి కావాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. అన్ని మున్సిపల్ పాఠశాలల్లో కూడా జిమ్ ఎక్విప్‌మెంట్, క్రీడా పరికరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి నారాయణ అన్నారు. సంతపేట గుంటబడికి విశాలమైన ఆట స్థలం ఉందని క్రీడా పరికరాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



**క్రీడలకు ప్రోత్సాహం..**

గత ఐదేళ్లలో పార్కుల్లో ఆట వస్తువులు మూలానపడ్డాయని, వాటిని పునరుద్ధరిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. 30 రోజుల్లోగా జిమ్ ఎక్విప్మెంట్ ఏర్పాటు చేయాలని ఆదేశించామని అన్నారు. కొన్ని ఆట స్థలాల్లో బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్ కోర్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు మంత్రి నారాయణ సూచించారు. నెల్లూరు నగరంలో 3000 వీధి లైట్లను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. నెల్లూరు పార్కుల్లో జిమ్ పరికరాల ఏర్పాటుతో ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ చెప్పారు. నెల్లూరు నగరంలోని అన్ని పార్కుల్లో ఉచిత ఓపెన్ జిమ్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుందని మంత్రి నారాయణ చెప్పారు. పిల్లలు, యువత, వృద్ధులతో సహా అన్ని వయస్సుల ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నారాయణ తెలిపారు.

## జగన్‌కు మరో బిగ్ షాక్.. వైసీపీ కీలక నేత అరెస్ట్

**విశాఖపట్నం:** జగన్ హయాంలో వైసీపీ నేతలు రెచ్చిపోయారు. అడ్డగోలు దోపిడీలు, కబ్జాలకు పాల్పడ్డారు. ఎదురు వచ్చిన వారితో దారుణంగా ప్రవర్తించారు. పోలీసు స్టేషన్లకు వెళ్లాలంటేనే భయపడేవారు. కేసు పెడితే ఎంతగానో హింసించే వారు. ఐదేళ్లలో ఇలాంటి ఘటనలు ఎన్నో రాష్ట్రంలో నమోదయ్యాయి. తప్పును ప్రశ్నించిన బాధితులను ఇన్నాళ్లు అధికారం అడ్డుపెట్టుకొని వైసీపీ నేతలు భయభ్రాంతులకు గురిచేశారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన సాగించింది. ఏ ఒక్కరికీ రక్షణ లేకుండా పోయింది. వైసీపీ హయాంలో రోజూ ఏదో ఒక చోట మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరిగిన ఘటనలు ఉన్నాయి. ముక్కు పచ్చలారని చిన్నారులను సైతం కామాంధులు వదల్లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో బాధితులు బయటకు వస్తున్నారు.

**న్యాయం కోసం బాధితుల ఎదురుచూపులు..**

బాధితులు తమ గోడును వెళ్లబోసుకుంటున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తమను బాధపెట్టిన వారికి చట్టం ముందుకు తీసుకు వచ్చి శిక్ష పడేలా చేయాలని కోరుకుంటున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో ఓ బాధితురాలి సమస్య వింటే ప్రతి ఒక్కరికీ కన్నీళ్లు వస్తాయి. వైసీపీ ప్రభుత్వంలో తనకు జరిగిన అన్యాయాన్ని విశాఖపట్నం పోలీసులకు వివరించింది. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి కీచకుడికి బుద్ది చెప్పారు. వైసీపీకి చెందిన కిచకుడు పెబ్బులి రవికుమార్‌ను విజయవాడలో పోలీసులు అరెస్ట్ చేశారు. 2023లో వరుసకు కూతురైన యువతిని రవికుమార్ గర్భవతి చేశాడు. రవికుమార్‌పై పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేశారు. వైసీపీకి చెందిన నాయకుడు కావడంతో ఇప్పటివరకు రవికుమార్ దర్జాగా తిరిగాడు. ఏపీ బీసీ సమైక్య సంక్షేమ సంఘం అధ్యక్షులుగా గత వైసీపీ ప్రభుత్వం నియమించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రవికుమార్ విశాఖపట్నం నుంచి పరారయ్యాడు. విజయవాడలో ఉన్నాడని తెలుసుకుని విశాఖపట్నం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

## అన్నదాతకు సున్నం..

**అమరావతి:** 2014లో అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకుండా రైతులు సహా అన్ని వర్గాల ప్రజలను నిలువునా వంచించిన చంద్రబాబు.. ఇప్పుడూ అదే పనిలో ఉన్నారు. అప్పట్లో రైతు రుణాలు మాఫీ చేస్తామంటూ ఓట్లేయించుకొని, నిలువునా ముంచగా.. ఇప్పుడు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పి, రైతులను మరోసారి నిలువునా వంచించారు. ఈ పథకం కింద ప్రతి రైతుకు రూ.20 వేల పెట్టుబడి సాయం అందిస్తామన్న హామీని చంద్రబాబు అటకెక్కించేశారు.

అధికారంలోకి రాగానే పథకాన్ని అమలు చేస్తామని ఎన్నికల్లో కూటమి నేతలు చెప్పారు. అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మాట మార్చేశారు. పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సాయంతో కలిపి పెట్టుబడి సాయం అందిస్తామని చెప్పారు. పీఎం కిసాన్ కింద ఇప్పటికే కేంద్రం రెండు విడతలు సాయం అందజేసింది. చంద్రబాబు సర్కారు పైసా ఇవ్వలేదు. మూడో విడత పీఎం కిసాన్‌తో కలిపి ఇస్తామని సంక్రాంతి పండుగ వేళ సీఎం చంద్రబాబు ప్రకటించారు. కేంద్రం మూడో విడత పీఎం కిసాన్ సాయానికి ఏర్పాట్లు చేస్తోంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు సాయమందించే దిశగా ఒక్క అడుగు కూడా వేయలేదు. మిగిలిన పథకాల మాదిరిగానే ఈ పథకాన్ని కూడా ఈ ఏడాది పూర్తిగా ఎగ్గొడితే మేలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు తాజా పరిణామాలు చెబుతున్నాయి.

**ఎగ్గొట్టడమే మేలన్న భావనలో ప్రభుత్వం**

వాస్తవంగా చంద్రబాబు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని అర్హత పొందిన 53.58 లక్షల మంది రైతులకు రూ.20 వేల చొప్పున రూ.10,717 కోట్లు జమ చేయాలి. అధికారంలోకి వచ్చాక పీఎం కిసాన్ సాయంతో కలిపి ఇస్తామని చెప్పారు. ఆ లెక్కన చూసినా ఈపాటికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.7,502 కోట్లు జమ చేయాలి. ఓ వైపు గద్దెనెక్కిన నాలుగో రోజే కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ తొలి విడత సాయం జమ చేసింది.



రెండు విడతల్లో 41.84 లక్షల మందికి రూ.1,661.50 కోట్లు అందజేసింది. మూడో విడతలో మరో రూ.840 కోటుట్లు జమ చేయబోతోంది. చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ఒక్క పైసా జమ చేయలేదు. 2024%-%25 బడ్జెట్‌లో ఈ పథకానికి కేవలం రూ.1000 కోట్లు విదిల్చిన చంద్రబాబు ప్రభుత్వం.. పథకం అమలుపై ఎలాంటి ప్రకటనా చేయలేదు. కనీసం మార్గదర్శకాలు రూపొందించలేదు.

పీఎం కిసాన్ సాయం రూ.2 వేలతో పాటు ఈ ఏడాది అన్నదాత సుఖీభవ కింద రూ.2 వేలు ఇస్తే సరిపోతుందని తొలుత భావించారు. అలా ఇస్తే విమర్శలు వెల్లువెత్తుతాయన్న భావనతో తల్లికి వందనం, మత్స్యకార భరోసా మాదిరిగా అన్నదాత సుఖీభవ పథకాన్ని కూడా ఈ ఏడాది పూర్తిగా ఎగ్గొట్టడమే మేలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్టుగా చెబుతున్నారు. 2025%-%26 సీజన్ నుంచే పీఎం కిసాన్‌తో కలిపి 3 విడతల్లో అమలు చేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చినట్టుగా చెబుతున్నారు.

**చెప్పిన దానికంటే ఎక్కువగా ఇచ్చిన జగన్**

ప్రజలకు మేలు చేయడంలో వైఎస్ జగన్‌కి ఉన్న చిత్తశుద్ధి చంద్రబాబు ప్రభుత్వానికి లేదని రైతులు అంటున్నారు. వైఎస్ జగన్ ఇచ్చిన మాటకంటే మిన్నగా తొలి ఏడాది నుంచే వైఎస్సార్ రైతు భరోసా కింద ఏటా 3 విడతల్లో రూ.13,500 చొప్పున పెట్టుబడి సాయం అందించిన విషయాన్ని రైతులు గుర్తు చేసుకుంటున్నారు. ఐదేళ్లలో 53.58 లక్షల మందికి రూ.34,288.17 కోట్లు జమ చేసి వైఎస్ జగన్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలిచింది. టీడీపీ కూటమి ప్రభుత్వం మాత్రం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అటకెక్కించేస్తుండడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


## రండి.. ఏపీలో పెట్టుబడులు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

పాలసీని తీసుకొచ్చినట్లు వివరించారు. పెట్టుబడులు పెట్టడానికి ఏపీ అనువైన ప్రాంతమని, పరిశ్రమల స్థాపనకు తక్షణ అనుమతులు, రాయితీలు ఇవ్వడంతో పాటు భూ కేటాయింపులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు చంద్రబాబు ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రంలో చేనేత రంగంలో పెట్టుబడులకు ముందుకు రావాలని పారిశ్రామిక వేత్తలకు మంత్రి ఆహ్వానించారు. ఏపీలో టెక్స్ టైల్స్ రంగానికి అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రపంచంలోనే మేలైన పట్టు, చేనేత వస్త్రాలు తమ రాష్ట్రంలో ఉత్పత్తవుతున్నాయన్నారు. చేనేత వస్త్రాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పనలో భాగంగా రాష్ట్రంతో పాటు దేశంలోని పలు నగరాల్లో చేనేత ఎగ్జిబిషన్లు, ఎక్స్ పో లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేతన్నలకు ఆర్థిక భరోసా కలిగిస్తూ...వారికి 365 రోజుల పని కల్పించే లక్ష్యంతో టెక్స్ టైల్స్ పార్కులు, వీవర్ శాలలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై 15 శాతం మేర రాయితీ అందిస్తున్నామన్నారు. ప్రజల్లో చేనేత వస్త్రాల వినియోగంపై పెరుగుతున్న మక్కువను దృష్టిలో పెట్టుకుని ఈ కామర్స్ ద్వారా విక్రయాలు ప్రారంభించామన్నారు. అమెజాన్, మింత్రా, ఫ్లికార్ట్, జియో మార్ట్ వంటి ఏడు ఆన్ లైన్ ప్లాట్ ఫారమ్ ల్లో 20 ఆప్కో షో రూమ్ ల ద్వారా చేనేత వస్త్రాలను నేరుగా కస్టమర్ల ఇళ్లకే డోర్ డెలివరీ చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. చేనేత సహకార సంఘాలు చెల్లిస్తున్న జీఎస్టీ రీయింబర్స్ మెంట్ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్ల, మర మగ్గాల కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇవ్వనున్నామన్నారు. నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో ఆధునిక పరికరాలు, యంత్రాలు అందజేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత వెంట రాష్ట్ర చేనేత,జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఆప్కో ఎండీ పావనమూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఎన్నిక పరీక్షవంటిదే

-మొదటిపేజీ తరువాయి



ఓటర్లను చైతన్యపరచాలి. 2024 ఎన్నికల్లో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో కూటమికి ప్రజలు తీర్పునిచ్చారు. అలాంటి గెలుపు కోసం కృషి చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికలకు ఇంకా 10 రోజులు మాత్రమే సమయం ఉంది. మూడు పార్టీల నేతలు నిత్యం సమన్వయంతో ఉండాలి. నేతలు కూటమి ధర్మాన్ని పాటిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా విజయం కోసం పని చేయాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చే మెజారిటీ సార్వత్రిక ఎన్నికల్లో వచ్చిన దాని కంటే మెరుగ్గా ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ప్రజలు మనకు పట్టం కట్టారు. వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతిరోజూ పని చేస్తున్నాం. వ్యవస్థలను గాడిలో పెట్టి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించాం. పాలనలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం. బ్రాండ్ ఏపీతో పెట్టుబడులు సాధించి యువతకు ఉద్యోగాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నాం. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారుల్లో నమ్మకం కల్పించాం. దాదాపు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. దీని ద్వారా 4 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా రాష్ట్రమంతటా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి నెలా 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. 16,347 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వబోతున్నాం. గత ప్రభుత్వం విద్యార్థులకు బకాయిపెట్టిన ఫీజురీయింబర్స్‌మెంట్‌లో రూ.780 కోట్లు చెల్లించాం. ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీనే డబ్బులు చెల్లిస్తున్నాం. విద్యావంతులైన మహిళలకు వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా ఆదాయ మార్గాల కల్పనకు ఆలోచనలు చేస్తున్నాం. ఇవన్నీ 8 నెలల్లోనే కూటమి ప్రభుత్వం చేపట్టింది. చేసిన మంచి కార్యక్రమాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించాల్సిన బాధ్యత కూటమి నేతలపై ఉందని" చెప్పారు.

## ప్రయాగ్ రాజ్‌కు మంత్రి నారా లోకేశ్.. షెడ్యూల్ ఇదే..

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ఉత్తర్ ప్రదేశ్ లో పర్యటించనున్నారు. రేపు (సోమవారం) మహాకుంభమేళాకు మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఈ మేరకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. సోమవారం ఉదయం ఏడు గంటలకు హైదరాబాద్ బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రయాగ్ రాజ్‌కు మంత్రి లోకేశ్ చేరుకుంటారు. అనంతరం రోడ్డుమార్గాన పవిత్ర సంగమం వద్ద వెళ్లనున్నారు. అక్కడ కుంభమేళాలో పాల్గొన్ని మంత్రి లోకేశ్ పుణ్యస్నానాలు ఆచరించనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయం నుంచి వారణాసికి బయలుదేరుతారు. వారణాసి చేరుకున్న తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం తిరిగి రాత్రి 8 గంటలకు వారణాసి నుంచి విజయవాడకు విమానంలో బయలుదేరుతారు. గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న తర్వాత రోడ్డుమార్గాన ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

## వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజబాబు మృతిపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి



**తాడేపల్లి:** ద్వారకాతిరుమల మండలంలోని సీహెచ్ పోతేపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెలికాని రాజమోహన్‌రావు(రాజబాబు) మృతిపై ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడిని కోల్పోవడం బాధాకరమన్నారు. రాజబాబు మరణం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రాజబాబుతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. రాజబాబు శనివారం రాత్రి మృతి చెందారు. ఇటీవల బాత్‌రూమ్‌లో కాలుజారి పడిపోవడంతో ఆయన ఎడమ కాలికి తీవ్ర గాయమైంది. కొద్దిరోజుల పాటు లక్ష్మీపురంలోని విర్డ్ ఆస్పత్రిలో చికిత్స పొందిన ఆయన, శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చేరారు. అక్కడ వైద్యులు వారం రోజుల క్రితం ఆయన కాలికి శస్త్రచికిత్స చేశారు. ఈ నెల 12న ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవ్వాల్సి ఉండగా, అదే రోజు ఉదయం 11.30 గంటల సమయంలో ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. అప్పటి నుంచి వైద్యులు ఆయనకు వెంటిలేటర్ సాయంతో వైద్యం చేస్తూ వచ్చారు. పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు. రాజబాబు మృతి చెందడంతో మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# సమస్త జీవన రంగాలనూ ఏఐ

ఇప్పటికే సమస్త జీవన రంగాలనూ అల్లుకుపోయిన కృత్రిమ మేధ (ఏఐ)పై పారిస్‌లో వరసగా రెండురోజులపాటు కొనసాగి మంగళవారం ముగిసిన మూడో శిఖరాగ్ర సదస్సు ఆశించిన ఫలితాలు అందించలేకపోయింది. సరిగ్గా రెండేళ్ల క్రితం బ్రిటన్‌లోని బ్లెచ్‌లీ పార్క్‌లో జరిగిన తొలి ఏఐ శిఖరాగ్ర సదస్సు (సేఫ్టీ సమ్మిట్) పూర్తిగా భద్రతాపరమైన అంశాలపై దృష్టిపెట్టింది. నిరుడు దక్షిణ కొరియాలోని సియోల్‌లో జరిగిన రెండో శిఖరాగ్ర సదస్సు ప్రముఖ ఏఐ సంస్థల నుంచి భద్రతకు సంబంధించి నిర్దిష్టమైన చర్యలు తీసుకుంటామన్న వాగ్దానాలు పొందగలిగింది. దానికి కొనసాగింపుగా పారిస్ శిఖరాగ్ర సదస్సును 'ఏఐ యాక్షన్ సమ్మిట్'గా నామకరణం చేశారు. ఏఐ పరిమితులేమిటో, అంతర్జాతీయ స్థాయిలో అందుకు పాటించాల్సిన నిబంధనలేమిటో ఈ శిఖరాగ్ర సదస్సు నిర్దేశిస్తుందని అందరూ ఊహించారు. కానీ బ్లెచ్‌లీ సదస్సు సాధించిన కొద్దిపాటి విజయాలనూ పారిస్ సదస్సు ఆవిరి చేసింది. దాపరికం లేని, సమ్మిళిత ఏఐ సాధనకు సమష్టిగా కృషి చేయాలన్న పిలుపునైతే ఇచ్చిందిగానీ, ఈ డిక్లరేషన్‌పై సంతకం చేసేది లేదని అమెరికా, బ్రిటన్‌లు మొరాయించాయి. మనతోపాటు 60 దేశాలు అంగీకరించిన ఈ డిక్లరేషన్‌ను అగ్రరాజ్యాలు కాదన్నాయంటే ఈ రంగం తీరుతెన్నులు ఎలా వుండబోతున్నాయో అంచనా వేయొచ్చు. 'కొన్నేళ్ల క్రితం చర్చించిన ఏఐ భద్రత గురించి మాట్లాడటానికి ఇక్కడకు రాలేదు. ఏఐలో వెల్లువలా వచ్చిపడే అవకాశాలే నావరకూ ప్రధానాంశం' అని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కుండబద్దలు కొట్టారు. ఆయన ప్రస్తావించిన ఏఐ భద్రత అనేది నిజానికి 2023లో బ్రిటన్ చొరవతో బ్లెచ్‌లీ పార్క్ శిఖరాగ్ర సదస్సులో లోతుగా చర్చించిన అంశం. కానీ సదస్సులో పాల్గొన్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఆ సంగతే గుర్తులేనట్టు వ్యవహరించి అమెరికా తోకపట్టుకుపోయారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా దేశాల వైఖరులు మారితే అంతర్జాతీయంగా వాటికి విశ్వసనీయత ఏముంటుంది? ఇప్పటికే అమె రికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పారిస్ వాతావరణ ఒడంబడిక నుంచి బయటికొస్తున్నట్టు ప్రకటించారు. లక్షల కోట్ల పెట్టుబడితో ప్రధాన ఏఐ సంస్థలన్నీ సాగిస్తున్న పరిశోధనలు భవిష్యత్తులో ఎటువంటి కొత్త ఆవిష్కరణలకు అంకురార్పణ చేస్తాయో, అవి ప్రపంచ పౌరుల జీవితాలపై ఎలాంటి ప్రభావం చూపగలవోనన్న ఆందోళన అగ్రరాజ్యాలకు లేశమాత్రమైనా లేదని తేలిపోయింది. ఏఐతో ఉద్యోగాలకు ముప్పు వచ్చిపడుతుందని, భవిష్యత్తు అగమ్యగోచరమవుతుందని అన్ని దేశాల్లోనూ భయాందోళనలున్నాయి. వందమంది గంటలో చేయగల పని ఏఐ కొన్ని క్షణాల్లో చేసి చూపటాన్ని గమనిస్తే అవి సహేతుకమైనవేనన్న అభిప్రాయం కలుగుతుంది. అయితే శిఖరాగ్ర సదస్సుకు సహాధ్యక్షత వహించిన ప్రధాని నరేంద్ర మోదీ చెప్పినట్టు ఉద్యోగాల స్వభావం మారు తుంది తప్ప ఉద్యోగాలు పోవు. కొత్త సాంకేతికతలు అడుగుపెట్టినప్పుడు ఆ నైపుణ్యతలను పెంచు కోలేనివారికి ఇబ్బందులుంటాయి. ఆ సాంకేతికతల్ని లొంగదీసుకోవటమే ఇందుకు పరిష్కారం. ఏఐ ఇప్పుడు దాదాపు అన్ని రంగాల్లోనూ అద్భుతాలు సృష్టిస్తోంది. ముఖ్యంగా వైద్య, వైజ్ఞానిక రంగాల్లో చోటుచేసుకుంటున్న పరిశోధనలు పూర్తి స్థాయిలో అందుబాటులోకొస్తే ఊహకందని వినూత్న ఆవిష్కరణలు రంగప్రవేశం చేస్తాయి. చికిత్సకు లొంగని మొండివ్యాధులు పలాయనం చిత్తగిస్తాయి. ఆయుఃప్రమాణాలు పెరుగుతాయి. అయితే రక్షణ, యుద్ధతంత్ర, అంతరిక్ష రంగాల్లో ఇది సృష్టించగల ఉత్పాతాలు చిన్నవేమీ కాదు. ఇందుకు కొత్త తరం ఏఐ మోడల్స్ ఉదాహరణ. తాజా మోడల్ ఒకటి సవరణలకు అవకాశం లేకుండా తన సృజనకర్తనే పక్కదారి పట్టించేలా తనను తాను కాపీ చేసుకుందని ఆ రంగంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు బయటపెట్టారు. వచ్చే అయిదేళ్లలో సూపర్ హ్యూమన్ స్థాయి ఏఐ రూపొందటం ఖాయమని వారంటున్నారు. భద్రతకు సంబంధించి ఏఐలో సాగుతున్న పరిశోధనల్లో తలెత్తే ప్రశ్నలకు పరిష్కారం కనుగొనకపోతే పరిణామాలు దారుణంగా ఉంటాయన్నది వారి హెచ్చరిక. కానీ అమెరికా తప్పుడు సూత్రీకరణలు చేస్తోంది. భద్రత గురించిన జాగ్రత్తలను సెన్సార్‌షిప్‌గా వక్రీకరిస్తోంది. యూరప్ యూనియన్ (ఈయూ) రూపొందించిన నియంత్రణ చట్టాలు ఆ రంగం పీకనొక్కడానికే పనికొస్తాయని వాన్స్ భాష్యం చెబుతున్నారు. ఏఐ విషయంలో సైద్ధాంతిక పక్షపాతాలకు అతీతంగా వ్యవహరించాలని, స్వేచ్ఛనీయాలని ఆయన డిమాండ్. తప్పుడు సమాచార వ్యాప్తిని గుర్తించి తొలగించటానికి ఫేస్‌బుక్ తదితర సామాజిక మాధ్యమాలు రూపొందించుకున్న ఉపకరణాలను (ట్రంప్ వస్తారనగానే ఆ సంస్థలు స్వచ్ఛందంగా వాటిని ఉపసంహరించుకున్నాయి) సెన్సార్‌షిప్‌గా వక్రభాష్యం చెప్పినవారు ఇంతకుమించి ఆలోచించగలరా? ఏఐ రంగంలో ఇప్పట్లాగే భవిష్యత్తులోనూ తన ప్రాబల్యమే కొనసాగుతుందని, దాన్ని గుప్పెట్లో పెట్టుకుని లక్షల కోట్ల లాభాలు ఆర్జించవచ్చని అమెరికా కలగంటోంది. కానీ ఇటీవల చైనా నుంచి వచ్చిన డీప్‌సీక్ దూకుడు గమనిస్తే ఈ రంగం ఎవరి జాగీరూ కాదని స్పష్టమవుతోంది. ఇలా నిరంతరం ఊహాతీతంగా చక చకా ఎదుగుతున్న రంగానికి బాధ్యతాయుతమైన మార్గాన్ని నిర్దేశించకపోతే దానివల్ల మానవాళికి ముప్పు కలిగే అవకాశం లేదా? సురక్షిత, హేతుబద్ధ, పారదర్శక ఏఐ రూపొందటానికి దేశాలన్నీ సమష్టిగా కృషి చేయకపోతే, సాధించే అభివృద్ధిని ఇచ్చిపుచ్చుకునే సంస్కృతి నెలకొల్పనట్టయితే అది స్వీయ వినాశనానికే దారితీస్తుందని అన్ని దేశాలూ గుర్తించాలి.

# న్యాయస్థానంలో ఎన్నికల సంఘం

ఎన్నికల షెడ్యూల్ ప్రకటన సందర్భాల్లో తప్ప వినబడని ఎన్నికల సంఘం(ఈసీ) పేరు ఇటీవలి కాలంలో తరచు వార్తల్లోకెక్కుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ మొదలుకొని ప్రచారం వరకూ... ఆ తర్వాత ఎన్నికల్లో పోలైన వోట్ల శాతం, వాటి లెక్కింపు, ఫలితాల ప్రకటన వరకూ అన్ని దశల్లోనూ ఈసీపై నిందలు తప్పటం లేదు. తాజాగా ప్రజాతంత్ర సంస్కరణల సంఘం (ఏడీఆర్) దాఖలు చేసిన పిటిషన్‌ను మంగళవారం విచారిస్తున్న సందర్భంగా ఈవీఎంల పరిశీలన ప్రక్రియ అమల వుతుండగా వాటి డేటాను తొలగించవద్దని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించాల్సి వచ్చింది.

నిరుడు ఏప్రిల్‌లో ఈ విషయమై ఇచ్చిన ఆదేశాలను సరిగా అర్థం చేసుకుని, సక్రమంగా పాటిస్తే ఇలా చెప్పించుకోవాల్సిన స్థితి ఈసీకి ఉండేది కాదు. ఈవీఎంలనూ, దానికి అనుసంధానించి వుండే ఇతర యూనిట్లనూ భద్రపరిచే విషయమై సుప్రీంకోర్టు అప్పట్లో కీలక ఆదేశాలిచ్చింది. అవి సరిగా పాటించటం లేదని ఏడీఆర్ మరోసారి కోర్టును ఆశ్రయించింది. ఎన్నికల్లో పరాజితులై 2, 3 స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు కనుక ఆ ఎన్నికను సవాలు చేసిన సందర్భాల్లో తనిఖీ చేయడానికి అనువుగా ఈవీఎంలతోపాటు, వాటిలో పార్టీల గుర్తులను లోడ్ చేయటానికి ఉపయోగించే సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్ఎల్‌యూ)లను సైతం 45 రోజులపాటు భద్రపరచాలని సుప్రీంకోర్టు ఈసీని ఆదేశించింది.

ఎన్నికల ఫలితంపై న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయటానికి పరాజిత అభ్యర్థులకుండే 45 రోజుల వ్యవధిని దృష్టిలో పెట్టుకుని ధర్మాసనం ఇలా ఆదేశించింది. అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలోని 5 శాతం ఈవీఎంలు, ఎస్ఎల్‌యూలను ఇంజనీర్ల, ఉత్పత్తిదారుల సమక్షంలో తనిఖీకి అనుమతించవచ్చని సూచించింది. వీవీ ప్యాట్ స్లిప్‌లను లెక్కించే యంత్రాలు సమకూర్చు కునే ఆలోచన చేయాలని కూడా ఆ సందర్భంగా కోరింది. ఈ ఆదేశాల ఆంతర్యమేమిటో సుస్పష్టం. ఎన్నికలు న్యాయబద్ధంగా జరగడమే కాదు... అలా జరిగినట్టు కనబడాలంటే అంతా పారదర్శకంగా ఉండాలన్నది ధర్మాసనం ఉద్దేశం.

సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల అనంతరం ఈవీఎంలూ, వీవీప్యాట్‌లూ, ఎస్ఎల్‌యూల పరిశీలన విషయంలో ఈసీ కొన్ని నియమ నిబంధనలు విడుదల చేసింది. న్యాయస్థానం ఆదేశాలకూ, ఆ నియమ నిబంధనలకూ ఎక్కడా పొంతన లేదు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోనూ 5 శాతం ఈవీఎంలు తనిఖీ చేయాలని ధర్మాసనం ఇచ్చిన ఆదేశానికి ఈసీ వేరే రకమైన భాష్యం చెప్పింది. వినియోగించిన ఈవీఎంలలో ఏ పార్టీకి ఎన్ని వోట్లు లభించాయో చూసి, వీవీ ప్యాట్ స్లిప్‌లు దానికి అనుగుణమైన సంఖ్యలో ఉన్నాయా లేదా అన్నది తేలిస్తే వేరే రకంగా ఉండేది.

కానీ ఈసీ చేసిందల్లా ఇతరత్రా గుర్తులతో మళ్లీ నమూనా పోలింగ్ నిర్వహించి ఈవీఎంల డేటాకూ, వీవీప్యాట్ స్లిప్‌ల సంఖ్యకూ మధ్య తేడా లేదని నిరూపిస్తే చాలని భావించింది. అంతేకాదు... ఆ నమూనా పోలింగ్ కోసం ఈవీఎంలలోని డేటాను ఖాళీ చేసింది! ఈవీఎంలు సరిచూడాలని అభ్య ర్థులు కోరటం అంటే తమ సమక్షంలో ఈవీఎంలలో ఉన్న సాఫ్ట్‌వేర్‌నూ, హార్డ్‌వేర్‌నూ ఇంజనీర్లు పరిశీలించాలని... వీవీ ప్యాట్ స్లిప్‌ల సంఖ్య ఈవీఎంల డేటాతో సరిపోయిందో లేదో చూడాలని అడగటం.

ఈసీ అనుసరించిన ప్రక్రియకూ, అభ్యర్థులు కోరుకునేదానికీ పొంతన ఎక్కడైనా ఉందా? ఈ మాత్రానికే అభ్యర్థులనుంచి ఈవీఎంకు రూ. 40,000 చొప్పున వసూలు చేయటం సిగ్గనిపించ లేదా? చిత్రమేమంటే... ఒక్కో ఈవీఎం తయారీకి ఖర్చయ్యేది కేవలం రూ. 30,000! గత లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, ఒడిశాల నుంచి 11 మంది అభ్యర్థులు ఈవీఎంలూ, వీవీప్యాట్ స్లిప్‌ల పరిశీలన కావాలన్నారని, అంతా పూర్తయ్యాక ఎక్కడా తేడా కనబడలేదని ఈసీ తేల్చింది.

దేశవ్యాప్తంగా చూస్తే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఇటువంటి అభ్యర్థనలే 83 వరకూ రాగా, అంతా సవ్యంగానే ఉన్నదని నిర్ధారణ అయిందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో 45 రోజులలోపు ఈవీఎంల డేటా తొలగించరాదన్న నిబంధనను సైతం ఈసీ ఉల్లంఘించింది. ఒకపక్క ఈవీఎంల పనితీరుపై ఆరోపణలు వెల్లువెత్తుతుండగా ఇలా చేయటం అనుమానాలను మరింత పెంచుతుందన్న ఇంగితజ్ఞానం దానికి లేకపోయింది.

మేమిచ్చిన ఆదేశాలేమిటో, మీరు అనుసరించిన ప్రక్రియేమిటో వివరిస్తూ వచ్చే నెల 3లోగా అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఈసీని ఆదేశించటం హర్షించదగ్గది. అసలు 45 రోజుల్లోపే డేటాను ఎందుకు తొలగించాల్సివచ్చిందో కూడా ఈసీనుంచి సంజాయిషీ కోరాలి. ఇక పోలింగ్ శాతంపై ఈసీ విడుదల చేసిన ప్రకటనలు మరింత చిత్రంగా ఉన్నాయి. ఏడు దశల్లో జరిగిన పోలింగ్‌లో 3.2 శాతం నుంచి 6.32 శాతం వరకూ వోట్లు పెరిగినట్టు ఈసీ తేల్చింది.

ఈ పెరిగిన వోట్ల శాతం ఆంధ్రప్రదేశ్‌లో 12.54 శాతం, ఒడిశాలో 12.48 శాతం ఉంది. పోలింగ్ ముగిసిన రాత్రి ఏపీలో 68 శాతం వోట్లు పోలయ్యాయని ప్రకటించగా, తుది ప్రకటనలో అది కాస్తా 81 శాతానికి ఎగబాకింది. ఈవీఎంల చార్జింగ్ పెరగటం మరో కథ! ఈ మార్పుల వెనకున్న మంత్రమేమిటో చెప్తే అందరూ విని తరిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎంతో నిష్ఠగా నిర్వహించాల్సిన క్రతువు. ఒక రాజ్యాంగ సంస్థ అయివుండి, నిష్పక్షపాతంగా, నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన ఈసీ అందుకు భిన్నమైన పోకడలను ప్రదర్శించటం దానికి ఎంతమాత్రమూ గౌరవప్రదం కాదు. ఈసీ తీరు గమనించాక చాలామంది మళ్లీ బ్యాలెట్ పత్రాలకు మళ్లాలని డిమాండ్ చేస్తున్నారు. ఈసీ బాణీ మారకపోతే చివరకు బ్యాలెట్ పత్రం విధానం కోసం జనం ఎలుగెత్తే రోజులు రావటం ఖాయం

# మలయాళీ బానిసల న్యాయ ఉద్ఘోష




కేరళకు చెందిన పోయ్‌కయిల్ యోహనన్ గొప్ప సంఘ సంస్కర్త. సామాజిక విప్లవకారుడిగా ఆయన అక్కడి బానిస జాతుల అభ్యున్నతి కోసం జీవితకాలం పోరాడాడు. వివిధ సంస్థలను స్థాపించి తన పాటలు, ప్రసంగాల ద్వారా దళిత జన ఐక్యతకు పాటుపడ్డాడు. ఆనాటి బానిస జాతుల వేదనలను తన పాటల ద్వారా వినిపించాడు. ఆయన రాసిన 'నా గురించి ఒక్క అక్షరమూ లేదు' అనే గీతం ఇప్పటికీ అక్కడి జనం గొంతెత్తి పాడుకుంటారు. "ఎన్నో జాతుల గురించి చరిత్రలున్నాయి/ మా గురించి ఎక్కడా ఓ అక్షరం లేదు/ నా జాతి చరిత్ర రాసేందుకు భూమ్మీద ఎవరూ లేరు/ నేల నుంచి ఆకాశం దాకా మమ్మల్ని ద్వేషించేవారే!" అనే పంక్తులు అప్పటి మలయాళీ బానిస జాతుల వేదనను స్పష్టం చేస్తాయి. దేశంలో నేటికీ మారని అణగారిన వర్గాల పరిస్థితులకు అవి అద్దం పడతాయి. బానిస వ్యవస్థ అంటే అమెరికాలో నీగ్రోలే గుర్తుకొస్తుంటారు. అయితే అదే పరిస్థితి కేరళలోని సంస్థానాల్లో ఎంతోకాలం కొనసాగింది. దళిత, గిరిజనులను దొరకబుచ్చుకొని వారిని బానిసలుగా అమ్ముకున్న చరిత్ర కేరళకు ఉంది. అయితే, బ్రిటిష్ పాలనా కాలంలో వివిధ సంస్థానాలు 1850%-%60 దశకాల్లో ఈ దురాచారాన్ని రద్దు చేశాయి. అయితే చట్టాలు సామాజిక ఆచరణలోకి ఊరికే రావు. వాటి కోసం సామాజిక ఉద్యమాలు కావాలి. దళితజాతులపై వివక్షను సమాజం లోంచి పెకిలించేందుకు పాటుపడిన కేరళ ఉద్యమకర్తల్లో పోయ్‌కయిల్ యోహనన్ ముందుంటారు. కేరళలోని ఎరవిపేరూరులో యోహనన్ 17 ఫిబ్రవరి 1879న జన్మించాడు. ఆయనది పరయ బానిస కుటుంబం. దళిత క్రైస్తవులపై వివక్షకు నిరసనగా 1909లో ఆయన ప్రత్యక్ష రక్ష దైవసభను స్థాపించాడు. ఈ సభ ద్వారా దిగువజాతులపై జరుగుతున్న మతపర వైపరీత్యాలను తీవ్రంగా వ్యతిరేకించాడు. మతాతీతంగా మనుషులందరిలో దేవుడున్నాడని, మనుషులందరి హితం కోరే మనిషి రూపంలోనే ఉద్భవిస్తాడని ఆయన అనుచరులకు బోధించాడు.

సంస్కర్తగా యోహనన్ అణగారిన జాతుల క్షోభ అందరికీ చేరేందుకు కవిత్వాన్ని ఆయుధంగా వాడుకున్నాడు. ఆయన గేయాల్లో దళిత పేదల బాధలు కళ్ళకు కట్టినట్లుగా ఉంటాయి. సామాన్యులకు అర్థమయ్యే రీతిలో, జనభాషలో రాసిన ఆ పాటలు మౌఖికంగా వ్యాప్తి చెంది ఎంతో ప్రాచుర్యాన్ని పొందాయి. "నన్ను బానిస అంటే చర్చికి వెళ్ళాను/ అక్కడా అందరితో సమానంగా నన్ను చూడలేదు/ హిందుత్వపు నీడలో అస్తిత్వాన్ని వెదుకుతూ/ చివరి వరుసలో అనాథగా తిరుగుతున్నాను/ హిందువులు, క్రిస్టియన్లు మమ్మల్ని ఎవరూ తమవారిగా ఒప్పుకోరు/ నా జాతి గురించి చెప్పుకోవడానికి నేను సిగ్గ పడను/ గుండె నిండా వేదనతో నా గాథ ముందుంచుతాను/ జనంలోని క్రూరత్వాన్ని విప్పి చెబుతాను/ అందరి దృష్టిలో ఈ భూమ్మీద నేను శాపగ్రస్త జీవిని/ భూమ్యాకాశాల నడమ నన్నే నిందిస్తారు/ భూమ్మీద అన్నిటిని తీర్చిదిద్దిన దేవుడు/ ఈ వివక్షను ఎలా అనుమతించాడు" అని తన గీతాల్లో ఆయన ప్రశ్నించాడు. "దైవమా నన్ను విస్మరించకుము/ భూమ్మీద ఏ ఒక్కరు నన్ను దీవించ లేదు/ భవిష్యత్తులో కూడా జరుగుతుందని ఆశ లేదు/ ఈ భూమ్మీద నన్ను అంగీకరించేవారెవరూ లేరు/ మరెవరు రారు/ నీ భుజాలతో చుట్టేసి నా కన్నీరును తుడువు/ ఈ భూమ్మీద ఎవరికీ చెందని గూటి కోసం వెదుకుతూ తిరుగుతున్నాను/ నా బాధ్యత తీసుకొని చేరదీసి పక్కన కూచోబెట్టుకో/ మోక్షం ప్రసాదించి నా బాధల్ని తుడిచెయ్" అని ఆధ్యాత్మిక ధోరణిలో వేడుకున్నాడు. రత్నమాణికల్ అనే పేరిట యోహనన్ గీతాలు సంపుటిగా వచ్చాయి. ఎం.ఆర్. రేణుకుమార్ 'పోయ్‌కయిల్ యోహనన్' అనే పేరుతో ఆయన ఆత్మకథను రాశాడు. యోహనన్ జీవితాన్ని వి.వి. శాంత కుమార్ 'మన్నిక్కలే మాణిక్యం' పేరుతో నాటకంగా తీర్చిదిద్దాడు. ఆత్మగౌరవం కోసం వెదికిన యోహనన్ తొలుత మార్తోమా సిరియన్ చర్చి విధానాన్ని స్వీకరించాడు. అక్కడ కూడా క్రైస్తవుల మధ్య సమానత్వం దొరకకపోవడంతో దాన్ని వదిలేశాడు. ఆ తర్వాత ఎవాంజెలికల్ అనే క్రిస్టియన్ బ్రెథ్రెన్ మిషన్‌లో చేరి నాలుగేళ్ళ తర్వాత అదీ నచ్చక బయటికొచ్చాడు. ఈ రెండు అనుభవాల తర్వాత భారత సమాజంలోని క్రిస్టియన్లలో కులతత్వం మూలాల్లోనే ఉందని, క్రీస్తు బోధనల వల్ల అది మరింత లోతుగా వెళ్లిందని గ్రహించిన ఆయన సొంత మార్గంలో దళిత విముక్తి ఉద్యమంగా ప్రత్యక్ష రక్ష దైవసభను స్థాపించాడు. "బైబిల్‌లో మా గురించి ఒక్క అక్షరం లేదు. అందులో ఉన్నదంతా బయటి ప్రాంతాల్లో జరిగిందే. మా బానిసత్వం గురించి ప్రస్తావన, సానుభూతి కనబడని పుస్తకాన్ని మేమెందుకు చదవాలి" అని ప్రశ్నించాడు. క్రైస్తవాన్ని నిరసిస్తూ తనను ద్రావిడ దళితుడిగా ప్రకటించుకున్నాడు. కేరళకు చెందిన ప్రసిద్ధ సంఘ సంస్కర్త అయ్యంకాళి స్థాపించిన సాధుజన పరిపాలన సంఘంలో సభ్యత్వం తీసుకున్నాడు. దళితజాతి ఉన్నతికి నిర్విరామంగా పాటుపడిన యోహనన్ 29 జూన్, 1939న మరణించాడు. నేటికీ కేరళలోని అణగారిన వర్గాల గుండెల్లో ఉద్యమకర్తగా, వాగ్గేయకారుడిగా ఆయన స్థానం పదిలంగా ఉంది.

# కరుణించమ్మా దుర్గమ్మ





**ఘనంగా దుర్గాదేవి 31వ యాత్రా మహోత్సవాలు**

**ముగ్రాటలతో అమ్మవారికి అభిషేకం**

**అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు,మహిళలు**

**పొందూరు , ఫిబ్రవరి 16 :** పొందూరు మండలం తండ్యాం మధురా నగర్ కాలనీ లో వెలసియున్న శ్రీ గణేశ ,సుబ్రమణ్య , అయ్యప్ప స్వామి సహిత శ్రీ దుర్గామల్లికార్జున స్వామి వారి ఆలయంలో దుర్గా దేవి 31వ యాత్రా మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏటా మూడు రోజుల పాటు అమ్మవారి యాత్రా మహోత్సవాలను వైభవంగా నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీ. ఇందులోభాగంగా ఆదివారం మొదటిరోజు కావడంతో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో ముగ్రాటలతో తరలివచ్చారు. ముందుగా గ్రామ అసిరితల్లి అమ్మవారికి ముగ్రాటలతో అభిషేకం నిర్వహించి అనంతరం దుర్గా దేవి అమ్మవారికి వేద మంత్రోర్చనల తో విశేషంగా అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పురోహితులు గన్నవరపు రాంబాబు ,నాగేశ్వర శర్మ ల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , లలితా సహస్ర నామ పారాయణ , కుంకుమ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి దుర్గా మాతను దర్శించుకుని ,తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు అల్లం శెట్టి దామోదర రావు , ప్రసాద్ గురుభవాని మాట్లాడుతూ ప్రతీ ఏటా తం డ్యాం శ్రీరామ్ నగర్ కాలనీలో దుర్గా దేవి అమ్మవారి యాత్రా మహోత్సవాలను భక్తుల సహకారంతో ,శ్రీ దుర్గాదేవి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శోభాయమానంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పిలిస్తే పలికే తల్లి ,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని మ్రొక్కుకుంటే ఎటువంటి కష్టాలైన తొలగుతాయని తెలిపారు. అమ్మవారిని నమ్ముకున్న ప్రతీ ఒక్కరికీ తల్లి చల్లని దీవెనలను అందిస్తుందన్నారు. ఈ రహదారి గుండా అనునిత్యం ఎన్నో వాహనాలు వెళ్తున్నపటికి ఏ ఒక్కరికీ ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండటం అనేది తల్లి యొక్క మహిమకు నిదర్శనమన్నారు.ఆలయంలో ప్రతసాక్షాత్తూ కైలాస పర్వతమే దిగివచ్చిందా అనే విధంగా ఈ ప్రాంగణం లో ఆధ్యాత్మికత సంతరించుకుంది అని తెలిపారు. ప్రతీ రోజూ సాయంత్రం సమయాన లలితా సహస్ర నామ పారాయణ , విష్ణు సహస్ర నామం , శివ సహస్ర నామ పారాయణ ,ప్రతీ పౌర్ణమికి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు వంటి కార్యక్రమాలను విశేషంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యాత్రా మహోత్సవాలను గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు అని తెలిపారు. యాత్రా మహోత్సవాలలో భాగంగా సాయంత్రం సమయాన భ్రమరాంబిక మల్లికార్జున భక్త జన బృందం కేశవ రావుని పాలెం వారితో భక్తి సంగీత విభావరి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని వడగా మోహన్ , వెలిసేటి రామచంద్ర రావు , బలివాడ సత్యన్నారాయణ , ఆలయ కమిటీ సభ్యులు, శ్రీరామ యూత్ కమిటీ సభ్యులు తెలిపారు.వీటితో పాటు సోమవారం నాడు ఎల్.సి.డి కలర్ సినిమాలు , మంగళవారం నాడు శ్రీ గణేష్ భక్త బృందం బాల బాలకలచే కోలాటం , గూనాన పేట మాజీ సర్పంచ్ గూనాన లక్ష్మీ ,గూనాన కృష్ణ వారి ఆర్ధిక సహాయంతో బాణా సంచా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి బరిలో పాకలపాటి రఘువర్మ





**మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి**

**ఏపి టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్**

**పొందూరు , ఫిబ్రవరి 16 :** ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ బరిలో ఉన్న పాకలపాటి రఘువర్మ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఏపి టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ కోరారు. పొందూరు మండలం కింతలి , కనిమెట్ట , తోలాపి గ్రామాలలో ఆదివారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా తోలాపి గ్రామంలో స్వర్గీయ గురుగు బెల్లి గడ్డియ్య మాష్టర్ స్వగృహంలో ఏపి.టి.ఎఫ్ కొలా ప్రధాన కార్యదర్శి ఎస్.వి అనిల్ కుమార్ ఈ నెల 27 వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నిక గురించి మండల శాఖకు పలు సూచనలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలింగ్ శత శాతం అయ్యేట్లట్లు చర్యలు చేపట్టాలని ,ఉత్సాహంగా మరింత ప్రచారం చేస్తూ ప్రజల్లో అవగాహన తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బొడ్డేపల్లి నేతాజీ , మండల శాఖ అధ్యక్షుడు మొగదాల రమణారావు, ప్రధాన కార్యదర్శి పొన్నాడ తేజేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిలర్ కోరుకొండ విజయకుమార్, జిల్లా కార్యదర్శి పప్పల తిరుమలరావు, మండల సబ్ కమిటీ సభ్యులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మండల కార్యవర్గ సభ్యులు తమ్మినేని శ్రీనివాసరావు, పప్పల రమణమూర్తి, కల్లూరి రంగారావు, సీనియర్ కార్యకర్తలు అన్నెపు ఆదినారాయణ, పిట్ట అప్పారావు, గిడిజాల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్య ప్రభ



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గము ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరం ను గెలిపించాలని కోరుతూ ఏలేశ్వరం మండలం ఎర్రవరం గ్రామంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు స్తానిక ఎన్డీఏ కూటమి శ్రేణులతో కలిసి కరపత్రాలు పంచుతూ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ పేరాబత్తుల రాజశేఖరం కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి వేగంవంతంగా జరుగుతుంది అని, కూటమి పాలన పట్ల రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషం గా ఉన్నారని అన్నారు అభివృద్ధి లో గ్రాడ్యుయేట్ లు అందరూ భాగస్వామ్యం కావాలి అని అన్నారు కార్యక్రమంలో ఎన్డీఏ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉదయ్ కాంత్ చిల్డ్రన్స్ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సత్తిప్రభ - జ్యోతుల నవీన్

**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం మండలం షిర్డీ నగర్ లో నూతన ఆసుపత్రి ఉదయ్ కాంత్ చిల్డ్రన్స్ క్లినిక్ ను ఎమ్మెల్యే శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ తో కలిసి ప్రారంభించారు.



ప్రత్తిపాడు సీనియర్ టీడీపీ నాయకులు,ఉత్తర కంచి సర్పంచ్ మంతిన వెంకరమణ సోదరుని కుమార్తె డాక్టర్ ఆదిలక్ష్మి, అల్లుడు డాక్టర్ ఉదయ్ కాంత్ లకు చెందిన ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుక కావడంతో నియోజకవర్గంనకు ఎన్డీఏ కూటమి శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో ఈ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొన్నారు రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రి ను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతము నుండి ఉన్నత చదువులు చదువుకొని ప్రయోజకులు అవ్వడం అత్యంత ఆనందాయకం అన్నారు.. మెరుగైన , నాణ్యమైన వైద్యం అందించాలని, పలువురు మన్ననలు పొందే విధంగా పనిచేయాలి ఈ సందర్భంగా ఆమె వైద్య బృందమును కోరారు..ఈ ప్రాంతంలో చిన్నారులకి వైద్య సేవలు అందుబాటులోకి రావడం సంతోషం అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీయే కూటమి శ్రేణులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు

## పాతపట్నం ఎమ్మెల్యే తనయుడు వివాహానికి హాజరైన జనసేన నాయకురాలు కోరికాన భవాని .



**పాతపట్నం ఫిబ్రవరి 16, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం నియోజకవర్గ కూటమి శాసన సభ్యులు మామిడి గోవింద్ తనయుడు మామిడి సాయి గణేశ్ వైష్ణవి ల వివాహాశుభ కార్యక్రమానికి హాజరై ,నూతన వధూవరులను ఆశీర్వదించిన పాతపట్నం నియోజకవర్గ జనసేన నాయకురాలు కోరికాన భవాని,పాతపట్నం ఇన్చార్జ్ గేదెల చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## వల్లూరు నుంచి ఆచంటకు ఇంటర్ టిప్ బస్సు నడపాలి.

**పోడూరు / ఆచంట, ఫిబ్రవరి 16,ప్రజాజ్యోతి న్యూస్** .ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో ఆచంట మండలం వల్లూరు నుంచి ఆచంటకు ప్రత్యేక బస్సు నడపాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఇందుకూరి సూర్య నారాయణ రాజు అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వల్లూరు ఎంపీ పాలెం మహిళ జూనియర్ కళాశాల నుంచి సుమారు 30 మంది ఇంటర్మీడియట్ విద్యార్థినీలు ఆచంట ఎం వి ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి పబ్లిక్ పరీక్షలు రాయవలసి ఉన్న నేపథ్యంలో వారికి ప్రయాణ సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జోక్యం చేసుకొని ఇంటర్మీడియట్ పరీక్షలు దృష్టిలో ఉంచుకొని నరసాపురం డిపో నుంచి ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. వల్లూరు నుంచి ఆచంట రావడానికి సుమారు పది కిలోమీటర్ల దూరం నుంచి పరీక్షలు రాయాలంటే అనేక ఇబ్బందులకు గురవుతారని ఈ రూట్లో ప్రయాణ సౌకర్యాలు కష్టంగా మారాయని కనీసం ఆటో సౌకర్యం లేవని ఈ నేపథ్యంలో విద్యార్థులు సైకిల్ పై వచ్చి పరీక్షలు రాయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తక్షణమే ఉన్నతాధికారుల కల్పించుకుని ఆ విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడిపించాలని ఆయన కోరారు.

## దిమ్మగుడి గ్రామానికి చెందిన భార్యాభర్తలకు కుమారుడికి స్పాట్ ఆక్సిడెంట్







**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం దిమ్మగుడి గ్రామం లో ఉండే చిట్టెం రంగారెడ్డి కుమారుడు సురేందర్ రెడ్డి తన భార్య.కుమారుడు తాడపత్రి దగ్గర ఉన్న అస్వర్తంనారాయణ స్వామి తిరునాళ్లకు వెళ్లి తిరిగి వస్తుండగా కోటకొండ ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర కారు ఢీకొనగా బైకు మీద వెళుతున్న దిమ్మగుడి గ్రామానికి చెందిన సురేందర్ రెడ్డి తన భార్య కుమారుడు యాక్సిడెంట్ కాగా యాక్సిడెంట్ లో తన కుమారుడు దుర్మరణం చెందినాడు భార్యాభర్తలకి పెద్ద గాయాలు అయ్యాయి. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

## పోతుల రాజును పరామర్శించిన ముదునూరి



**కాకినాడ జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గం రౌతులపూడి మండలం పల్లపుచామవరం గ్రామంలో పోతుల రాజు ఇటీవల అనారోగ్యానికి గురవటం వలన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఆదివారం వారి ఇంటి వద్దకు వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని కొంత నగదు సాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దయ్యాల బేబీ అప్పన్న బాబు మాజీ ఎంపిటిసి కామిరెడ్డి నాగేశ్వరావు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు బండారు ఏసుబాబు ఎమ్మిలి వీరబాబు కర్రీ శివ కొండబోలు కొండబాబు పోతుల కళ్యాణ్ గొరగపూడి రాజు మొగులు కృష్ణమూర్తి శర్మల కామేశ్వరరావు దెయ్యాల ప్రసాద్ రావు దడాల సత్తిబాబు పోతుల రాజు గంటేట లావరాజు వార్డ్ నెంబర్ మంగం జగదీష్ వార్డ్ నెంబర్ కోటిపల్లి నాగ శ్రీకొల్లు అప్పన బాబు సోషల్ మీడియా బత్తిన చిట్టి బాబు బత్తిన ప్రసన్న పోతుల కళ్యాణ్ కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు పోకనాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## శరభవరం పోతులూరు మధ్య రోడ్డు నిర్మాణ శంకుస్థాపన



**ప్రత్తిపాడు ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు :** ప్రత్తిపాడు శాసన సభ్యులు వరుపుల సత్యప్రభ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు మండల అధ్యక్షులు అమరాది వెంకటరావు టిడిపి కూటమి నాయకులు కలిసి ఆదివారం ప్రత్తిపాడు మండలం శరభవరం నుంచి పోతులూరు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసారు

# పంచాయతీ ఛాంపియన్స్
# సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేయాలి




విజయవాడ వెస్ట్ ప్రజా జ్యోతి రిపోర్టర్ చంద్రశేఖర్

హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ పూర్తైన 33 మంది పంచాయతీ ఛాంపియన్స్ తో సమావేశం

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) పంచాయతీ ఛాంపియన్స్ కి దిశా నిర్దేశం

కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో యువతకు శిక్షణ

గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు శిక్షణ పూర్తిచేసిన పంచాయతీ ఛాంపియన్స్

విజయవాడ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి చేరుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆశయం వికసిత్ భారత్ సాధించాలంటే గ్రామాభివృద్ధితోనే సాధ్యం. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమైన ప్రతి కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ వుండేవిధంగా పంచాయతీ ఛాంపియన్స్ సమగ్ర గ్రామాభివృద్ధే లక్ష్యంగా కృషి చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. వికసిత్ పంచాయిత్ లో భాగంగా ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా సమగ్ర గ్రామాభివృద్ధికి కావాల్సిన శిక్షణ పూర్తి చేసిన 33 మంది పంచాయతీ ఛాంపియన్స్ తో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. లో ఆదివారం సమావేశం అయ్యారు. ఫిబ్రవరి 10 నుంచి 16 వరకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో సమగ్ర గ్రామాభివృద్ధికి శిక్షణ తీసుకుని పంచాయతీ ఛాంపియన్స్ గా తయారైన 33 యువకులకి ఎంపి కేశినేని శివనాథ్, ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం వారికి ఎంపి కేశినేని శివనాథ్ దిశానిర్దేశం చేసినట్లు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ కార్యాలయంలో ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి కావాల్సిన అన్ని రంగాల్లో సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న పంచాయతీ ఛాంపియన్స్ తమ తమ గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ప్రజంటేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి అధికారులు, ఎంపి కేశినేని శివనాథ్ కు వివరించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఇంటికో పారిశ్రామికవేత్తని తయారు చేయటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. చదువుకున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. యువతకు ఉపాధి మార్గం కల్పించే కేంద్ర పథకాలపై గ్రామంలోని నిరుద్యోగ యువతకు అవగాహన పెంచాలన్నారు. వారందర్నీ చిన్న చిన్న పెట్టుబడులతో ఎక్కువ లాభాలు అర్జించే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ఛాంపియన్లపైనే ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత వుందన్నారు. ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయటానికి విద్య, ఉపాధి కల్పన,మహిళా సాధికారత, గ్రామీణ విద్య, ఆరోగ్యంపై దృష్టి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ)రూపొందించడం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నిర్వహణ, స్వచ్ఛ గ్రామ %-% హరిత గ్రామ అభివృద్ధి, డిజిటల్ సేవల ద్వారా పంచాయతీ పరిపాలన, ఫ్రెండ్లీ విమెన్, గ్రౌండ్ వాటర్ స్టోరేజ్ కల్పన కు పెద్ద పీట వేస్తూ అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధి కి పాటుపడాలన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాల జరిగే అభివృద్ధి దేశానికి రోల్ మోడల్ గా నిలబడాలన్నారు. పలు ఎన్జీవో లతో కలిసి నాలుగు నియోజకవర్గాల్లో శానిటరీ నాప్కిన్స్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే పంపిణీ చేసేందుకు ఏర్పాటు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన జీడీపీ లక్ష్యం 15శాతం వృద్ధి సాధించటానికి కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ ద్వారా పెంచుకున్న అవగాహనతో గ్రామాలకు కావలసిన సౌకర్యాలు,వనరులపై నివేదికలు తయారు సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా సీ.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లాలోని పీ.హెచ్.సి ల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తన సొంత నిధులతో ఎన్టీఆర్ జిల్లాలోని 194 ప్రభుత్వ పాఠశాల మైదనాల ఆధునీకరించి...లాంగ్ జంప్ పిట్స్ సిద్ధం చేయించటం తోపాటు, విద్యార్థుల ఆడుకునేందుకు 8 రకాల క్రీడా పరికారాలతో కూడిన స్పోర్ట్స్ కిట్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్, సి.ఐ.ఎ.టి.ఎస్.జె సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఖాన్, సి.పి.ఆర్.డి.పి అండ్ ఎస్.ఎస్.డి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, సి.ఐ.ఎ.టి.ఎస్.జె అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. సి. ఖతిరేసన్, ప్రాజెక్ట్ టీమ్ లీడర్ దిలీప్ కుమార్ పాల్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.ఆర్.రమేష్, అసోసియేట్ ప్రొఫెసర్ పార్థ ప్రతీమ్ సాహు, అసోసియేట్ ప్రొఫెసర్ అనురాధ పల్లా, ఎన్.ఐ.ఆర్.డి అధికారి మురళీకృష్ణ, ఎన్.ఐ.ఆర్.డి ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్స్ సొంగా సంజయ్ వర్మ, జి.వి.నరసింహారావు పాల్గొన్నారు.

## దిడ్ల వీర రాఘవలకు మొదటి ప్రాధాన్యతతో గెలిపించాలి.

**పోడూరు / ఆచంట, ఫిబ్రవరి 16,ప్రజాజ్యోతి న్యూస్ :** ఈ నెల 27 వ తేదీన జరగనున్న తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గాల ఎన్నికలలో, యువజనులు,విద్యార్థులు నిరుద్యోగుల సమస్యలపై పాలకులను, ప్రభుత్వాన్ని నిక్కచ్చిగా నిలదీసి ప్రశ్నించే పి.డి.ఎఫ్ బలపరచిన ఎమ్.ఎల్.సి అభ్యర్థి దిడ్ల వీర రాఘవులకు గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఓటర్లు ,నిరుద్యోగ యువత ప్రథమ ప్రాధాన్యతా ఓటువేసి అఖంధ మెజారిటీతో గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు పి మోహన్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆచంట టౌన్ లో పట్టభద్రుల ఓటర్లను కలిసి ప్రచారం నిర్వహించి ఎమ్.ఎల్.సి ఓట్లను అభ్యర్థించారు. ఈ సంధర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం సార్వత్రిక ఎన్నికల సమయంలో అధికారం లోకి రాగానే మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని, ఉద్యోగాలొచ్చేంత వరకూ నెలకు రూ.మూడు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల మానిఫెస్టోలో హామీ ఇచ్చి ఓట్లు దండుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఎనిమిది నెలలు దాటుతున్నప్పటికీ రోజుకో సాకు చూపి నిరుద్యోగులను నట్టేట ముంచుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. తీరా ఎమ్.ఎల్.సి ఎన్నికల నోటిఫికేషన్ సాకు చూపి ఎన్నికల తర్వాత డీ.ఎస్సీ అంటూ మరో బూటకపు వాగ్ధానాలు చేస్తూ కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. సూపర్ సిక్స్ పథకాల అమలులోనూ కూటమి ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని ఎద్దేవా చేసారు. నిరుద్యోగుల కోసం నిరంతరం పోరాడుతూ



అహర్నిశలు మండలిలో ప్రభుత్వాన్ని నిలదీస్తోన్న పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ లను ఫ్లైలైన గ్రాడ్యుయేట్ ఓటర్లు నిరుద్యోగులు, యువజనులు తమ విలువైన ప్రథమ ప్రాధాన్యతా ఓటు వేసి అఖండ మెజారిటీలతో గెలిపించడం ద్వారా గ్రాడ్యుయేట్ ఓటర్లు మరోసారి చరిత్ర సృష్టించాలని, నిరుద్యోగ యువతను నట్టేట ముంచుతోన్న ప్రభుత్వానికి ,పాలకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ప్రచార కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు బండి రంగారావు, తోటపల్లి సత్యనారాయణ, నరేష్, కమల్ నాథ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో జిల్లా అధ్యక్షుల నియామకం

హైదరాబాద్ : తెలంగాణ బీజేపీలో జిల్లా అధ్యక్షుల నియామకం రచ్చకు దారి తీస్తోంది. ఇప్పటివరకు 23 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించారు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. అయితే పలు జిల్లా అధ్యక్షుల ఎంపిక పార్టీలో అసంతృప్తులకు దారి తీస్తోంది. తాము సూచించినవారికి కాకుండా మరో నేతకు అవకాశం ఇచ్చి..తమకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు చెప్పిన వారికి కాకుండా వేరే వారికి ఎలా బాధ్యతలు కట్టబెడతారని ప్రశ్నిస్తున్నారు నేతలు.పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా..ఎవరికి పడితే వారికి జిల్లా అధ్యక్ష పోస్ట్ ఇచ్చారని గరం గరం అవుతున్నారు పలువురు నేతలు. కొన్ని చోట్ల స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు చెప్పినవారికి మాత్రమే మండల, జిల్లా అధ్యక్ష పదవులు ఇచ్చింది బీజేపీ స్టేట్ హైకమాండ్. మరికొన్ని జిల్లాల్లో మాత్రం లోకల్ లీడర్ల ఓపీనియన్‌ను లెక్కలోకి తీసుకోలేదట. ఇక కొందరు నేతలు ఎమ్మెల్సీ టికెట్ ఆశిస్తే అదీ దక్కకా..జిల్లా అధ్యక్ష పదవి కూడా ఇవ్వకపోవడంతో ఆగ్రహంతో రగిలిపోతున్నారట. ఒకే ఇంట్లో రెండు పోస్టులు ఇవ్వడంపై కూడా పలువురు నేతలు మండిపడుతున్నారట.ఇక ఎమ్మెల్యే రాజాసింగ్ విడుదల చేసిన ఆడియో పార్టీలో సంచలనంగా మారింది. రాజాసింగ్ అంటే హిందుత్వం, హిందుత్వం అంటే రాజాసింగ్ అన్న బ్రాండ్ ఉంది. ఆయన రాష్ట్రంలోనే కాకుండా పలు రాష్ట్రాల్లో జరిగే హిందువుల సమావేశాల్లో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో సంఘ్‌లో ఆయనకు మంచి గుర్తింపు ఉంది. అలాంటి నేత నియోజకవర్గంలోనే సొంత పార్టీ నేతలు మరో వర్గాన్ని తయారు చేసే పనిలో పడ్డారన్న గుసగుసలు వినబడుతున్నాయి.గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేందర్‌ను ప్రకటిస్తారంటూ ముందుగా లీకులు వచ్చాయి. దీనిని రాజాసింగ్ వ్యతిరేకించడంతో 10రోజులు పాటు జిల్లా అధ్యక్షుడి పేరు ప్రకటనను వాయిదా వేశారు. ఆ తర్వాత ఉమా మహేందర్ పేరునే గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడంతో రాజాసింగ్ బరస్ట్ అయిపోయారు. వెంటనే ఒక ఆడియో రిలీజ్ చేసిన రాజాసింగ్ పార్టీకి తన అవసరం లేదనుకుంటే నో ప్రాబ్లమ్..తాను ఏం చేయాలో అది చేస్తానంటూ హెచ్చరికలు జారీ చేశారుగోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా తాను సూచించిన వ్యక్తి పేరు కాకుండా వేరే వ్యక్తిని ప్రకటించడంతో రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సన్నిహితుల దగ్గర తన ఆవేదన చెప్పుకున్నారట. పార్టీలో చేరినప్పటి నుంచి ఓ వైపు ఎంఐఎంతో మరోవైపు సొంత పార్టీ నేతలతో పోరాటం చేస్తున్నానని బాధపడుతున్నారట. ఈ మధ్య పార్టీలో వేధింపులు మరీ ఎక్కువ అయ్యాయని మధనపడుతున్నట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.రాజాసింగ్ రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమైనట్లు టాక్. పార్టీలో కొంతమంది బ్రోకరిజం చేస్తున్నారని..తన సన్నిహితుల దగ్గర బాధను చెప్పుకున్నారట రాజాసింగ్. గోల్కొండ జల్లా బీజేపీ అధ్యక్ష పదవి బీసీ లేదా ఎస్సీకి ఇవ్వాలని తాను సూచిస్తే..ఎంఐఎం పార్టీలో తిరిగే వ్యక్తికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు రాజాసింగ్.రాష్ట్ర బీజేపీలోని ఓ అగ్రనాయకుడికి ఫోన్ చేసి జిల్లా అధ్యక్ష నియామకంపై ఆరా తీశారట రాజాసింగ్. సదరు నేత తనకు తెలియకుండానే ఇది జరిగిందని నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారట. దాంతో ఇప్పటికే ఎంఐఎం, కాంగ్రెస్‌తో యుద్ధం చేస్తున్నానని..రాష్ట్ర నాయకత్వంతో వేధింపులకు గురి అవుతున్నానని మరింత ఆవేదన చెందుతున్నారట రాజాసింగ్.తన నియోజక వర్గంలో కూడా పుల్లలు పెడితే పార్టీకి రిజైన్ చేసేందుకు కూడా వెనకాడబోనని తనకు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ పార్టీ నేతకు చెప్పినట్టు సమాచారం. జిల్లా అధ్యక్షుడిని మార్చేందుకు రాష్ట్ర అధ్యక్షుడికి రెండు రోజుల సమయం ఇస్తానని..ఒక వేళ మార్చకపోతే తానేంటో చూపిస్తానని రాజాసింగ్ అనడం పార్టీలో కలకలం రేపుతోంది. తాను మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నానని..17న తిరిగి వచ్చిన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన చెప్పినట్లు సమాచారం.ఇదంతా ఇలా ఉంటే మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రఘునాథరావు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ ఆశించారు. ఆయనకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వకపోగా జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా తప్పించారు.

## కోడి పందాలపై దాడి ఏడుగురు అరెస్ట్..

కామవరపుకోట, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి) తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిధిలోని కామవరపుకోట మండలం వీరంపాలెం గ్రామంలో కోడి పందాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి ఏడుగురుని అదుపులోకి తీసుకున్నారు. జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు ఆదేశాలపై తడికలపూడి ఎస్ఐ చెన్నా రావు సిబ్బందితో దాడి చేశారు. ఈ సందర్భంగా మీరు వద్ద నుంచి 7000 నగదు,2 కోడి పుంజులు మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

ఈ సందర్భంగా తడికలపూడి ఎస్సై చెన్నారావు మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారాన్ని ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796678 కు గాని డయల్ 112 కు గాని సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ పేర్కొన్నారు.

## రీ సర్వే కు సహకరించాలి..

జెసి చిన్న రాయుడు..

వివాదాలు లేకుండా పరిష్కారం కు చక్కటి అవకాశం..



**రంగంపేట, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** భూముల రీ సర్వే, భూ కొలతలు తీసుకునే సమయంలో తగిన ఆధారాలు చూపించిసర్వే సిబ్బందికి సహకరించాలని, తద్వారా ఎటువంటి వివాదాలు లేకుండా భూ హక్కు పత్రాలు జారీ చేసేందుకు అవకాశం ఉంటుందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. ఆదివారం రంగంపేట మండలం డి. దొంతమూరు గ్రామంలో రీ సర్వే పై గ్రామంలో అవగాహన ర్యాలీ లో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, మన భూమి మన భవిష్యత్ అని, ఇందులో భాగంగా క్షేత్ర స్థాయిలో భూముల రీ సర్వే చేపట్టడం జరుగుతొందని తెలిపారు. గ్రామస్తులతో ముఖాముఖి మాట్లాడుతూ భూమి పై రీ సర్వే కోసం కొలతలు తీసుకునే సమయంలో భూ యజమాని అందుబాటులో ఉండి సరిహద్దులు నిర్ణయించే విషయంలో సహకారం అందించాలని, తద్వారా వివాదాలకు ఆస్కారం లేకుండా పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సమయంలో రికార్డులను పరిశీలన చేస్తామన్నారు. రీ సర్వే అనేది మన భూ హక్కు పత్రాలు బలమైన పునాది అన్న విషయాన్ని మరిచిపోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో తహసీల్దార్ కే అనసూయ, ఎంపీడీవో సాయిబాబా, డివిజనల్ మండల సర్వే అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అనంతపురంలో ఈనెల 23న..

ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశం..

విజయవంతం చేయాలి..

ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్పి రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపు ..



**జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** ఈనెల 23 అనంతపురంలో జరగనున్న ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని దిగ్విజయం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు విస్సంపల్లి సిద్దు మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈనెల 23వ తేదీన అనంతపురంలో జరిగే ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉన్న మండల, నియోజకవర్గ,జిల్లా, రాష్ట్ర,జాతీయ స్థాయి నాయకులందరూ తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విస్సంపల్లి విజ్ఞప్తి చేశారు. 2000 నుంచి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ చేసిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అని పేర్కొన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఏడుగురు జడ్జీల ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ చేసుకునే వెసులుబాటు రాష్ట్రాలకు ఇవ్వడం పట్ల ఆయా రాష్ట్రాలు ఆ దామాషా ప్రకారం చేసుకునే హక్కు ఉంది అని పేర్కొన్నారు. అయితే కొంతమంది అంబేద్కర్ స్ఫూర్తికి విరుద్ధంగా ఎవరు,ఎంతమందో..!? వారికి అంత వాటా అంటూ ప్రకటన చేయడం పట్ల విస్సంపల్లి సిద్దు మాదిగ ఆవేదన చెందారు. సామాజిక న్యాయ సూత్రం తెలియని వ్యక్తులు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాట్లాడడం బాధ్యతారాహిత్యమని అన్నారు. గత 50 సంవత్సరాలుగా ఉమ్మడి రిజర్వేషన్ను తిన మరిగిన వ్యక్తులు ఎప్పటికైనా కలిసి పోరాడే తత్వాన్ని అలవర్చుకోవాలని హితవు పలికారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకులు మారి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమజాడలలో కలిసి నడవాలని విస్సంపల్లి విజ్ఞప్తి చేశారు.అటువంటివారు మారని పక్షంలో బుద్ధి చెప్పేవారు తప్పక చెబుతారని సిద్ధూ మాదిగ హెచ్చరించారు.


## వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**బాపట్ల జిల్లా ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్** బాపట్ల సూర్యలంక రోడ్లో ఉన్న టిడిపి కార్యాలయం పక్కనగల టౌన్ హాల్ నందు పెదకాని శంకర కంటి ఆసుపత్రి మరియు బాపట్ల జిల్లా ఆంధత్వ నివారణ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో వేగేశన ఫౌండేషన్ మెగా కంటి వైద్య శిబిరము ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది ఫౌండేషన్ డైరెక్టర్ వేగేశన రాకేష్ వర్మ మొదట రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు జిల్లా నలుమూలల నుండి ప్రజలు కంటి వైద్యం చేయించుకోవడానికి శిబిరానికి చేరుకున్నారు వచ్చిన ప్రజలకు శంకర కంటి ఆసుపత్రి డాక్టర్లు డాక్టర్ మరియా ఫారుకీ డాక్టర్ అనూషా పేరా వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు అనంతరం కంటి శుక్లాలు ఉన్న వారికి శంకర ఆసుపత్రికి తీసుకువెళ్లి ఉచితంగా ఆపరేషన్ చేసి తిరిగి ఇంటి వద్దకు చేర్చడం జరుగుతుందని శంకర ఆసుపత్రి యాజమాన్యం తెలిపారు ఈ సందర్భంగా పౌండేషన్ డైరెక్టర్ రాకేష్ వర్మ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి శంకర ఆసుపత్రి సహకారంతో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేల మందికి కంటి వైద్యం అందించటం జరిగిందని చెప్పారు మరల ఈ ఆదివారం కూడా జరుగుతున్న వైద్య శిబిరంలో ఎక్కడ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వైద్యం చేయించుకోవటానికి వచ్చిన వారందరికీ అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలియజేశారు ఈ సందర్భంగా కంటి వైద్యం చేయించుకోవడానికి వచ్చిన ప్రజలను మీడియా పలకరించగా ఆసుపత్రికి కంటి వైద్యం కోసం వెళ్తే వేల రూపాయలు ఖర్చవుతుంది అంత స్తోమత మాకు లేదని తెలిపారు వేగేశన ఫౌండేషన్ వారు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం తెలుసుకొని వైద్యం నిమిత్తం ఇక్కడికి వచ్చాము వారు చల్లగా ఉండాలి అని దీవించారు

# రైతు సంక్షేమమే లక్ష్యం





- 22 3 మంది రైతులకు రూ. 2.25 కోట్లు విలువచేసే డ్రిప్ పరికరాలు పంపిణీ

**అంకుశం న్యూస్ రాయదుర్గం ఫిబ్రవరి 16:** రైతు సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాయదుర్గం శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ కాల్వ శ్రీనివాసులు పేర్కొన్నారు. ంఅనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మనీటి సాగు పథకం కింద రైతులకు డ్రిప్ పరికరాలు ,స్ప్రింక్లర్లను పంపిణీ చేసేందుకు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలనలో వ్యవసాయ రంగం విధ్వంసానికి గురైందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని 2003లో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా నుంచి సబ్సిడీతో బిందు సేద్యం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 2014 19 లో అనంతపురం జిల్లాలో 80 వేల మంది రైతాంగానికి రెండు లక్షల ఎకరాలకు సబ్సిడీతో డ్రిప్ పరికరాలు అందించిన ఘనత చంద్రబాబు నాయుడుకు దక్కుతుందని పేర్కొన్నారు. 2016లో కరువు వచ్చినప్పుడు రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ తో పాటు ఇన్పుట్ సబ్సిడీ అందించి ఆదుకున్న మహనీయుడు చంద్రబాబు నాయుడని కొనియాడారు. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చి రైతుకు అండగా నిలుస్తామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. అర్హులైన రైతులందరికీ డ్రిప్ పరికరాలు అందించి ఆదుకుంటామని పేర్కొన్నారు. రైతులకు 90 శాతం రాతితో డ్రిప్ పరికరాలు అందించడంతోపాటు 10 ఎకరాలకు పరిమితి పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం రాయదుర్గం నియోజకవర్గంలోని 223మంది రైతులకు 2.25 కోట్ల విలువచేసే డ్రిప్పు పరికరాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ంంఉమామహేశ్వరమ్మ ఏపీఎంఐఓ లక్ష్మీనారాయణ హార్టికల్చర్ అధికారి మౌనిక ఐదు మండలాల ఏవోలు రైతులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 17వ తేదీన రాయదుర్గంలో
# "ప్రజా సమస్యల పరిష్కార వేదిక"

- : డివిజన్ కు సంబంధించి రాయదుర్గం ఏపిడి, డ్వామా కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహణ
- : రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 16 :** అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గం లోని రాయదుర్గం పట్టణం నందు– ఈనెల 17వ తేదీన రాయదుర్గంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఒక ప్రకటనలో తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గానికి సంబంధించి రాయదుర్గం పట్టణంలోని ఏపిడి, డ్వామా కార్యాలయంలో ఈనెల 17వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు.



## మహనీయుడు శ్రీ కృష్ణ దేవరాయలు

ఘనంగా జయంతి ఉత్సవాలు
డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య శంకరయ్య బలిజ సంఘం అధ్యక్షులు



**అనంతపురం ఫిబ్రవరి 16:** రాయలసీమ మహా బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీనివాస్ నగర్ లోని బాలాజీ కళ్యాణ మంటపం లో శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు బలిజ సంఘం అధ్యక్షులు శంకరయ్య అనంతపురం డిప్యూటీ మేయర్ దాసరి వాసంతి సాహిత్య గారు. అనంతరం బైక్ ర్యాలీ లో పాల్గొన్న నడిమి వంక వద్ద ఉన్న శ్రీ కృష్ణ దేవరాయలు విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శంకరయ్య దాసరి వాసంతిమాట్లాడుతూ తెలుగు భాష కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు అని అన్నారు. ఆయన చేసిన ఆర్థిక సంస్కరణలు నేటికీ పాటిస్తున్నం అని అన్నారు. ఆయన విలువల్ని ఈ తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఆయన ఒక గొప్ప రాజు, వీరుడు, కవి అని అన్నారు. శ్రీ కృష్ణ దేవరాయలు జయంతి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పార్టీలకు అతీతంగా నిర్వహించాలి అని కోరారు. కార్యక్రమం లో రాయలసీమ మహా బలిజ సంఘం అధ్యక్షులు శంకరయ్య, గౌరవ అధ్యక్షులు వెంకట రాముడు, యువజన విభాగం అధ్యక్షులు రమేష్, కార్యవర్గ సభ్యులు విజయ్ భాస్కర్, కోనేటి సాయి ప్రసాద్, భవాని రవి కుమార్, రాయల్ మురళీ, బలిజ భాందవులు పాల్గొన్నారు.

## భూ కబ్జాలకు
# పాల్పడితే పి.డి.యాక్టు ప్రయోగిస్తాం...

- దౌర్జన్యాలు, కబ్జాలకు పాల్పడితే ఎవర్నీ వదలం
- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు 08 మంది పై కేసు నమోదు చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు
- అనంతపురం అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు

**అనంతపురం ఫిబ్రవరి 16:** అనంతపురం జిల్లా అనంతపురం నియోజకవర్గంలో ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పిడి యాక్ట్ ప్రయోగిస్తామని అనంతపురం డిఎస్పి శ్రీనివాసరావు హెచ్చరించారు. భూ కబ్జాలకు పాల్పడితే పి.డి.యాక్టు ప్రయోగిస్తాం... దౌర్జన్యాలు, కబ్జాలకు పాల్పడితే ఎవర్నీ వదలబోమని అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. భూకబ్జాలకు పాల్పడిన ఐదుగురిపై నిన్న కేసు నమోదు చేసిన అనంతపురం త్రీటౌన్ పోలీసులు ఈరోజు 08 మందిపై కేసు నమోదు చేశారు.

అనంతపురం లెక్చరర్స్ కాలనీలోని ఓ ప్రయివేట్ ల్యాండ్ ప్రహరీగోడ ధ్వంసం చేసి దౌర్జన్యంగా తాత్కాలిక గుడిసెలు వేసి కబ్జాకు పాల్పడిన 08 మందిపై అనంతపురం త్రీటౌన్ పోలీసు స్టేషన్లో ఈరోజు కేసు నమోదయ్యింది. వీరితో పాటు సదరు భూకబ్జాకు పాల్పడిన మరి కొందరిపై నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు. తాడిపత్రి పట్టణం సంజీవ నగర్ కి చెందిన చదల్లా సత్యనారాయణ రెడ్డి, సుబ్బ రెడ్డి, పోలు చంద్ర రెడ్డి మరియు వేంపల్లి రామముని రెడ్డి నలుగురు కలిసి లెక్చరర్స్ కాలనీలోని సర్వే నెంబర్ 95/2%ూ% లోని 66 సెంట్ల భూమిని 2010 సంవత్సరంలో కంద్యాల జయలక్ష్మీ నుండి కొనుగోలు చేశారు. ఆసందర్భంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. తర్వాత భూమికి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి తమ స్వాధీనంలో ఉంచుకున్నారు. అయితే, 02.02.2025న కొంత మంది వ్యక్తులు సదరు భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, ప్రహరీ గోడను ధ్వంసం చేసి, తాత్కాలిక గుడిసెలు నిర్మించారు. ఈ విషయం తెలిసిన బాధితులు తమ భూమి వద్దకు వెళ్లగా, కొందరు వ్యక్తులు వారిని తిట్టి బెదిరించారు. చదల్లా సత్యనారాయణ రెడ్డి ఫిర్యాదు మేరకు, అనంతపురం మూడవ పట్టణ పోలీసు స్టేషన్లో భూ కబ్జా (%ఋఅ +ఖుఎఎఱఅస్త్ర%) సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. అక్రమంగా, దౌర్జన్యంగా భూకబ్జాలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. అవసరమైతే పి.డి యాక్టు ప్రయోగిస్తామన్నారు.

## మార్చి 09 నుండి 13వ తేదీ వరకు
## తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు

**తిరుపతి ఫిబ్రవరి 16:** తిరుమలలో శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 09 నుండి 13వ తేదీ వరకు జరగనున్నాయి. రాత్రి 7 నుండి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 09న శ్రీ సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణిలో మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేస్తారు. రెండవ రోజు మార్చి 10న రుక్మిణీ సమేతంగా శ్రీకృష్ణస్వామి తెప్పలపై మూడుసార్లు విహరిస్తారు. మూడవరోజు మార్చి 11న శ్రీభూ సమేతంగా మలయప్పస్వామివారు మూడుసార్లు పుష్కరిణిలో చుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. ఇదేవిధంగా శ్రీమలయప్పస్వామివారు నాలుగో రోజు మార్చి 12న ఐదుసార్లు, చివరి రోజు మార్చి 13వ తేదీ ఏడుసార్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

**ఆర్జిత సేవలు రద్దు :**
తెప్పోత్సవాల కారణంగా మార్చి 09, 10వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 11, 12, 13వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది.

## సి-రాక్ ప్లే జోన్
## ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర




అభినందనలు తెలిపిన పామూరు పట్టణ టిడిపి శ్రేణులు

**కనిగిరి ఫిబ్రవరి 16 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఆదివారం సి–రాక్ ప్లే జోన్ ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ జిల్లాస్థాయిలో ఉండే విధంగా ఇప్పుడు మన పామూరు పట్టణంలో పిల్లలను మొబైల్స్ నుండి బయటికి తీసుకువచ్చి పిల్లలలో చురుకుతనం, ఆనందాన్ని రెట్టింపు చేసేలా, ప్లే స్కిల్స్ పెంచేలా జ్ఞానాన్ని పెంచే విధంగా మొదటిసారిగా పామూరులో సిరాక్ ప్లే జోన్ ని పెట్టారని, నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రకాశం జిల్లా సిపిఐ కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, పామూరు మాజీ సర్పంచులు డివి మనోహర్ ప్రసాద్, కావిటి వెంకటసుబ్బయ్య, ఫోర్ మెన్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ బాషా, టిడిపి నాయకులు సింగనపల్లి హాజీ మస్తాన్, మొబీనా మౌలాలి,షేక్ షంషూర్, హాజీ గౌస్, ఆర్ఆర్ రఫీ, మస్తాన్ సిరాక్ ప్లే జోన్ నిర్వాహకులు ఎ వన్ రఫీ, షబ్బీర్, చాంద్ బాషా, మహబూబ్ బాషా లకు అభినందనలు తెలిపారు.

## త్రయంబకేశ్వరాలయాన్ని
## సందర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన త్రయంబకేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు





**అనంతపురం ఫిబ్రవరి 16:** దేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం త్రయంబకేశ్వర క్షేత్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సందర్శించారు. మహారాష్ట్రలోని నాసిక్ సమీపంలోని త్రయంబకేశ్వర్‌లో ఉన్న ఈ ఆలయం.. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటిగా ఉంది. ఈ క్షేత్రాన్ని ఎమ్మెల్యే సునీత తన కుటుంబ సభ్యులతో కలసి సందర్శించారు. అక్కడ శివునికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వెనుక ఉన్న బ్రహ్మగిరి పర్వతం నుండి ప్రవహించే పవిత్ర నది గోదావరి జన్మస్థానాన్ని శనివారం రోజు ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ స్వామి వారి దర్శనం తర్వాత ఎంతో మానసిక ప్రశాంతత ఏర్పడిందన్నారు. ఆ పరమశివుని కృప ఏపీ ప్రజలపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. జ్యోతిర్లింగాలలో ఒకటైన ఈ క్షేత్రాన్ని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ మన సంస్కృతి, ఆ కాలంలో శిల్పుల నైపుణ్యత వంటివి ఎన్నో కనిపిస్తాయన్నారు....ల

## తెలుగు వారు మరువలేని
## ఆదర్శ చక్రవర్తి శ్రీ కృష్ణ దేవరాయలు!

ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయల వారి జయంతి వేడుకలు



**ధర్మవరం ఫిబ్రవరి 16:** తెలుగు కీర్తి కి ఆయన అపురూప చక్రవర్తి రాయలేలిన రస వైభవం శ్రీ కృష్ణ దేవరాయలు వారి కళా వైభవం అని ధర్మవరం బలిజ సంఘం తరుపున ముఖ్యఅతిధి గా పాల్గొన్న పెనుబోలు విజయ భాస్కర్ పేర్కొన్నారు.శ్రీ కృష్ణ దేవరాయలు వారి 555 వ జయంతి వేడుకలు ఘనంగా ధర్మవరం లో జరిపారు. ఈ కార్యక్రమం లో గుర్రప్పరాయల్ , అల్లం రామ శేషయ్య, గందోడి రాజా, ముక్తం మణిదీప్, సాయి, ఆటో బాబు, డిష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కదిరిలో17వ ప్రజా
## సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

- : ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



**పుట్టపర్తిఫిబ్రవరి 16:** శ్రీ సత్య సాయి జిల్లాలోని కదిరి పట్టణం నందుఈనెల 17వ తేదీన సోమవారం కదిరి ఆర్డీవో కార్యాలయము నందు జిల్లా తరహాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శనివారం

ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కదిరి ఆర్డిఓ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 17.2.25 తేదీన (సోమవారం) పుట్టపర్తి, పెనుగొండ, ధర్మవరం, ఆర్డీవోలు ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని పై ప్రకటనలో తెలిపారు.

# పోస్టల్ డిపార్ట్మెంట్ ఘన విజయం







**పోస్టల్ బౌలర్లు జైపాల్ (3) నాగభూషణం (3) అద్భుతమైన బౌలింగ్**

**మోహన్ (56) అర్ధసెంచరీ వృధా**

**అనంతపురం ఫిబ్రవరి 16:** ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నమెంట్ ఆర్డిటి క్రీడా మైదానంలో ఆదివారం ఉదయం పోస్టల్, జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ జట్లు తలపడ్డాయి పోస్టల్ డిపార్ట్మెంట్ బౌలర్లు జైపాల్, నాగభూషణం అద్భుతమైన బౌలింగ్ తో జ్యూడిషియల్ జట్టు 126 పరుగులకే కట్టడి చేశారు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ 19.4 ఓవర్లలో 126 పరుగులకు ఆలౌట్ ఆయింది జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ బ్యాటర్లు మోహన్ (56), గంగాధర్ (28) మినహా జట్టులో ఎవరు రాణించలేదు మోహన్ 37 బంతుల్లో 3 సిక్సర్లు, 5 బౌండరీలతో 56 పరుగులు, గంగాధర్ 30 బంతుల్లో 4 బౌండరీలతో 28 పరుగులు తీశారు పోస్టల్ డిపార్ట్మెంట్ బౌలర్లు నాగభూషణం 3, జయపాల్ 3, మహేష్ 2, ప్రవీణ్ ఒక్క వికెట్ తీసుకున్నారు పోస్టల్ డిపార్ట్మెంట్ 127 పరుగుల విజయలక్ష్యాని 17.2 ఓవర్లలో పూర్తి చేసి విజయం సాధించింది. చంద్రబాబు (24) నాగభూషణం (12) శివశంకర్ (11) పరుగులు తీశారు జ్యూడిషియల్ డిపార్ట్మెంట్ బౌలర్లు కాజా 2, ప్రసాద్, పీరా, మోహన్, ఒక్కొక్క వికెట్ తీసుకున్నారు.

# పుట్టపర్తి పోలీస్ సూపర్ విక్టరీ








**విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తుల క్రికెట్ టోర్నమెంట్**

**ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచిన వీరు నాయక్**

**అనంతపురం ఫిబ్రవరి 16:** సత్యసాయి జిల్లా పుట్టపర్తి పోలీస్ జట్టు ఫాదర్ ఫెర్రర్ ఎంప్లాయిస్ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి విజయాన్ని నమోదు చేసింది పుట్టపర్తి పోలీస్ జట్టు అద్భుత ప్రతిభతో విజయం సాధించింది ఆంధ్రప్రదేశ్ వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఉద్యోగస్తులు క్రికెట్ టోర్నమెంట్ ఆర్డిటి క్రీడా మైదానంలో ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి పోలీస్, జేఎన్టీయూ జట్లు తలపడ్డాయి టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న పుట్టపర్తి పోలీస్ 20 ఓవర్లలో 168/3 పరుగులకు చేశారు చంద్రశేఖర్ 30 బంతుల్లో 6 ఫోర్లతో 44 పరుగులు, వీరు నాయక్ 16 బంతుల్లో 1 సిక్స్ 3 ఫోర్లతో 30 పరుగులు, సురేష్ 17 బంతుల్లో 2 ఫోర్లతో 23 పరుగులు తీశారు. జెఎన్టీయూ బౌలర్లు మదన్ 2, భారత్ 1 వికెట్ తీసుకున్నారు. జేఎన్టీయూ 169 పరుగుల లక్ష్యాన్ని చేధించలేకపోయింది 19 ఓవర్లలో 138 పరుగులకు ఆలౌట్ ఆయింది దీంతో 30 పరుగులతో పుట్టపర్తి పోలీస్ జట్టు తొలి విక్టరీను నమోదు చేసుకుంది జేఎన్టీయూ బ్యాటర్లు సిద్ధు (48) గోపాల్ (30) మదన్ (22) పరుగులు చేశారు. పుట్టపర్తి పోలీస్ బౌలర్లు శ్రీనివాస్ 3, వీరు నాయక్ 2 గౌస్ యాసిన్ ఒక్కో వికెట్ తీసుకున్నారు



# పుట్టపర్తికిహంద్రీనీవా వర ప్రసాదం.


**195 చెరువులకు నీళ్లు ఇవ్వడమే నా జీవిత ఆశయం**

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**హంద్రీ నీవా ద్వారా పుట్టపర్తి నియోజవర్గం మరో కోస్తాంధ్ర తయారవుతుంది**

**రూ.400 కోట్లతో హంద్రీనీవా లైనింగ్ పనులు ప్రారంభం**

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి.**





**పుట్టపర్తి ఫిబ్రవరి 16:** శ్రీ సత్య సాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం లో 195 చెరువులకు నీళ్లు ఇవ్వడమే నా జీవిత ఆశయమనిహంద్రీనీవా ప్రాజెక్టు సత్యసాయి జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గానికి ఒక వర ప్రసాదమని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి మండలంలో ని జగరాజు పల్లి వద్ద మంగళకర డిగ్రీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గంలోని రెండు నీటి రిజర్వాయర్లతో పాటు 193 చెరువులు నింపడమే నా జీవిత ఆశయమని పేర్కొన్నారు. ఈ ఐదేళ్లలో నియోజకవర్గంలోని అన్ని చెరువులను హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణాజిల్లాలతో నింపి రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే నా జీవిత సంకల్పం అన్నారు. కరువు ప్రాంతమైన సత్య జిల్లాలోని పుట్టపర్తి నియోజకవర్గం సస్యశ్యామలం చేయాలనే ఆలోచనతో అపర భగీరథుడు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ,రాష్ట్రసాగునీటి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి అపర భగీరథుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ప్రత్యేక చొరవతో రాయలసీమను మరో కోస్తా ఆంధ్రగా మార్చాలనే ఉద్దేశంతో హంద్రీనీవా కాలువ వెడల్పు కార్యక్రమానికి శ్రీకారం చుట్టినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సోమవారం బుక్కపట్నం మండలంలోని జానకం పల్లి వద్ద రూ. 400 కోట్లతో హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులకు ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఈ లైనింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గం లోని రైతులు చుట్టుపక్కల ప్రాంతాల్లోని ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పల్లె రఘునాథ్ రెడ్డి మాజీమంత్రికోరారు.

## జిల్లాస్థాయి జూనియర్ బాయ్స్ మరియు సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ జట్లు ఎంపిక

**ధర్మవరం ఫిబ్రవరి 16:** జిల్లాస్థాయి జూనియర్ బాయ్స్ మరియు సీనియర్ ఉమెన్ హ్యాండ్ బాల్ పోటీలు ధర్మవరం యశోద ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు నిర్వహించడం జరిగింది జిల్లా నలుమూలల నుండి దాదాపు 100 మంది పైగా క్రీడాకారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యశోద స్కూల్ డైరెక్టర్ పృథ్వీరాజ్ సార్ వైఎస్ఎల్ ఎంటర్ప్రైజెస్ చంద్రశేఖర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రియాజ్ గారు పాల్గొన్నారు జూనియర్ బాయ్స్ మరియు సీనియర్ మెన్ రాష్ట్రస్థాయి పోటీలు ఈనెల 21 22 23 తేదీలలో కర్నూల్లో జరుగుతాయని జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి సాకే శివశంకర్ తెలియజేశారు అలాగే జిల్లా నుండి సెలెక్ట్ అయిన క్రీడాకారులకు వైయస్ ఎల్ ఎంటర్ప్రైజెస్ ప్రోపరేటర్ చంద్రశేఖర్ టీ షర్ట్స్ స్పాన్సర్ చేయడం జరిగింది అలాగే జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రియాజ్ క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు.




## ఘనంగా వెంకయ్య నాయుడు మనుమడి వివాహ రిసెప్షన్ వేడుక

**విజయవాడ ఫిబ్రవరి 16:** మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మనుమడు చి. ఇమ్మణ్ణి విష్ణు, చి. ల.సౌ. సాత్విక ల వివాహ రిసెప్షన్ వేడుక ఆదివారం నెల్లూరు .....వెంకటాచలం స్వర్ణ భారత్ ట్రస్ట్ లో వైభవోపేతంగా జరిగింది.వివిధ రాజకీయ పక్షాల....వివిధ రంగాల ప్రముఖులు, పలు ప్రభుత్వ శాఖ ల ఉన్నతాధికారులు, బంధు మిత్రులు, పెద్ద సంఖ్య లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.





## ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందాలి

**- అభివృద్ధిలో గ్రామాలు పోటీ పడాలి**

**- అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు పంచాయతీ ఛాంపియన్స్ నియామకం**

**- హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ పొందిన వారికి ఎంపీ కేశినేని శివనాథ్ దిశా నిర్దేశం**






**విజయవాడ, ఫిబ్రవరి 16):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు గ్రామ స్థాయిలో ప్రతి ఇంటికి చేరాలనేదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యం అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. వికసిత్ పంచాయిత్ లో భాగంగా ఎంపి కేశినేని శివనాథ్ ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా సమగ్ర గ్రామాభివృద్ధికి కావాల్సిన శిక్షణ పూర్తి చేసిన 33 మంది పంచాయతీ ఛాంపియన్స్ తో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. లో ఆదివారం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 10 నుంచి 16 వరకు హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో సమగ్ర గ్రామాభివృద్ధికి శిక్షణ తీసుకుని పంచాయతీ ఛాంపియన్స్ గా తయారైన 33 యువకులకి ఎంపి కేశినేని శివనాథ్, ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్ సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం వారికి ఎంపి కేశినేని శివనాథ్ దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో గ్రామాభివృద్ధికి కావాల్సిన అన్ని రంగాల్లో సమగ్ర శిక్షణ పూర్తి చేసుకున్న పంచాయతీ ఛాంపియన్స్ తమ తమ గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనుకుంటున్నారో ప్రజంటేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి అధికారులు, ఎంపి కేశినేని శివనాథ్ కు వివరించారు. ఇంటికో పారిశ్రామికవేత్తని తయారు చేయటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. చదువుకున్న వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. యువతకు ఉపాధి మార్గం కల్పించే కేంద్ర పథకాలపై గ్రామంలోని నిరుద్యోగ యువతకు అవగాహన పెంచాలన్నారు. వారందర్నీ చిన్న చిన్న పెట్టుబడులతో ఎక్కువ లాభాలు అర్జించే కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే విధంగా తయారు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని ఛాంపియన్లపైనే ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత వుందన్నారు. ప్రతి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయటానికి విద్య, ఉపాధి కల్పన,మహిళా సాధికారత, గ్రామీణ విద్య, ఆరోగ్యంపై దృష్టి, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక రూపొందించడం, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నిర్వహణ, స్వచ్ఛ గ్రామ %-% హరిత గ్రామ అభివృద్ధి, డిజిటల్ సేవల ద్వారా పంచాయతీ పరిపాలన, ఫ్రెండ్లీ విమెన్ , గ్రౌండ్ వాటర్ స్టోరేజ్ కల్పన కు పెద్ద పీట వేస్తూ అధికారులు, నాయకులు,ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామాభివృద్ధి కి పాటుపడాలన్నారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గంలోని 295 గ్రామాల జరిగే అభివృద్ధి దేశానికి రోల్ మోడల్ గా నిలబడాలన్నారు. పలు ఎన్జీవో లతో కలిసి నాలుగు నియోజకవర్గాల్లో శానిటరీ నాప్కిన్స్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేసి తక్కువ ధరకే పంపిణీ చేసేందుకు ఏర్పాటు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించిన జీడీపీ లక్ష్యం 15శాతం వృద్ధి సాధించటానికి కృషి చేయాలన్నారు. ఈ శిక్షణ ద్వారా పెంచుకున్న అవగాహనతో గ్రామాలకు కావలసిన సౌకర్యాలు, వనరులపై నివేదికలు తయారు సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా జిల్లా అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా సీ.ఎస్.ఆర్ నిధుల ద్వారా జిల్లాలోని పీ.హెచ్.సి ల అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్న ట్లు తెలిపారు. తన సొంత నిధులతో ఎన్టీఆర్ జిల్లాలోని 194 ప్రభుత్వ పాఠశాల మైదనాల ఆధునీకరించి, లాంగ్ జంప్ పిట్స్ సిద్ధం చేయించటం తోపాటు, విద్యార్థుల ఆడుకునేందుకు 8 రకాల క్రీడా పరికారాలతో కూడిన స్పోర్ట్స్ కిట్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్. డైరెక్టర్ జనరల్ జి.నరేంద్రకుమార్ ఐ.ఎ.ఎస్, సి.ఐ.ఎ.టి.ఎస్.జె సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ మహ్మద్ ఖాన్, సి.పి.ఆర్.డి.పి అండ్ ఎస్.ఎస్.డి అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అంజన్ కుమార్ బాంజా, సి.ఐ.ఎ.టి.ఎస్.జె అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్. సి. ఖతిరేసన్, ప్రాజెక్ట్ టీమ్ లీడర్ దిలీప్ కుమార్ పాల్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్.ఆర్.రమేష్, అసోసియేట్ ప్రొఫెసర్ పార్థ ప్రతీమ్ సాహు, అసోసియేట్ ప్రొఫెసర్ అనురాధ పల్లా, ఎన్.ఐ.ఆర్.డి అధికారి మురళీకృష్ణ, ఎన్.ఐ.ఆర్.డి ప్రొగ్రామ్ కో-ఆర్డినేటర్స్ సొంగా సంజయ్ వర్మ, జి.వి. నరసింహారావు పాల్గొన్నారు.

# కమలంలో కొత్త కయ్యం




**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీలో జిల్లా అధ్యక్షుల నియామకం రచ్చకు దారి తీస్తోంది. ఇప్పటివరకు 23 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించారు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి. అయితే పలు జిల్లా అధ్యక్షుల ఎంపిక పార్టీలో అసంతృప్తులకు దారి తీస్తోంది. తాము సూచించినవారికి కాకుండా మరో నేతకు అవకాశం ఇచ్చి..తమకు చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు చెప్పిన వారికి కాకుండా వేరే వారికి ఎలా బాధ్యతలు కట్టబెడతారని ప్రశ్నిస్తున్నారు నేతలు.పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా..ఎవరికి పడితే వారికి జిల్లా అధ్యక్ష పోస్ట్ ఇచ్చారని గరం గరం అవుతున్నారు పలువురు నేతలు. కొన్ని చోట్ల స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు చెప్పినవారికి మాత్రమే మండల, జిల్లా అధ్యక్ష పదవులు ఇచ్చింది బీజేపీ స్టేట్ హైకమాండ్. మరికొన్ని జిల్లాల్లో మాత్రం లోకల్ లీడర్ల ఓపీనియన్ను లెక్కలోకి తీసుకోలేదట. ఇక కొందరు నేతలు ఎమ్మెల్సీ టికెట్ ఆశిస్తే అదీ దక్కకా..జిల్లా అధ్యక్ష పదవి కూడా ఇవ్వకపోవడంతో ఆగ్రహంతో రగిలిపోతున్నారట. ఒకే ఇంట్లో రెండు పోస్టులు ఇవ్వడంపై కూడా పలువురు నేతలు మండిపడుతున్నారట.ఇక ఎమ్మెల్యే రాజాసింగ్ విడుదల చేసిన ఆడియో పార్టీలో సంచలనంగా మారింది. రాజాసింగ్ అంటే హిందుత్వం, హిందుత్వం అంటే రాజాసింగ్ అన్న బ్రాండ్ ఉంది. ఆయన రాష్ట్రంలోనే కాకుండా పలు రాష్ట్రాల్లో జరిగే హిందువుల సమావేశాల్లో పాల్గొంటారు. జాతీయ స్థాయిలో సంఘ్‌లో ఆయనకు మంచి గుర్తింపు ఉంది. అలాంటి నేత నియోజకవర్గంలోనే సొంత పార్టీ నేతలు మరో వర్గాన్ని తయారు చేసే పనిలో పడ్డారన్న గుసగుసలు వినబడుతున్నాయి.గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేందర్‌ను ప్రకటిస్తారంటూ ముందుగా లీకులు వచ్చాయి. దీనిని రాజాసింగ్ వ్యతిరేకించడంతో 10రోజులు పాటు జిల్లా అధ్యక్షుడి పేరు ప్రకటనను వాయిదా వేశారు. ఆ తర్వాత ఉమా మహేందర్ పేరునే గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ప్రకటించడంతో రాజాసింగ్ బరస్ట్ అయిపోయారు. వెంటనే ఒక ఆడియో రిలీజ్ చేసిన రాజాసింగ్ పార్టీకి తన అవసరం లేదనుకుంటే నో ప్రాబ్లమ్..తాను ఏం చేయాలో అది చేస్తానంటూ హెచ్చరికలు జారీ చేశారుగోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా తాను సూచించిన వ్యక్తి పేరు కాకుండా వేరే వ్యక్తిని ప్రకటించడంతో రాజాసింగ్ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు సన్నిహితుల దగ్గర తన ఆవేదన చెప్పుకున్నారట. పార్టీలో చేరినప్పటి నుంచి ఓ వైపు ఎంఐఎంతో మరోవైపు సొంత పార్టీ నేతలతో పోరాటం చేస్తున్నానని బాధపడుతున్నారట. ఈ మధ్య పార్టీలో వేధింపులు మరీ ఎక్కువ అయ్యాయని మధనపడుతున్నట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నారు.రాజాసింగ్ రాజీనామా చేసేందుకు కూడా సిద్ధమైనట్లు టాక్. పార్టీలో కొంతమంది బ్రోకరిజం చేస్తున్నారని..తన సన్నిహితుల దగ్గర బాధను చెప్పుకున్నారట రాజాసింగ్. గోల్కొండ జల్లా బీజేపీ అధ్యక్ష పదవి బీసీ లేదా ఎస్సీకి ఇవ్వాలని తాను సూచిస్తే..ఎంఐఎం పార్టీలో తిరిగే వ్యక్తికి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు రాజాసింగ్.రాష్ట్ర బీజేపీలోని ఓ అగ్రనాయకుడికి ఫోన్ చేసి జిల్లా అధ్యక్ష నియామకంపై ఆరా తీశారట రాజాసింగ్. సదరు నేత తనకు తెలియకుండానే ఇది జరిగిందని నిర్లక్ష్యమైన సమాధానం ఇచ్చారట. దాంతో ఇప్పటికే ఎంఐఎం, కాంగ్రెస్‌తో యుద్ధం చేస్తున్నానని..రాష్ట్ర నాయకత్వంతో వేధింపులకు గురి అవుతున్నానని మరింత ఆవేదన చెందుతున్నారట రాజాసింగ్.తన నియోజక వర్గంలో కూడా పుల్లలు పెడితే పార్టీకి రిజైన్ చేసేందుకు కూడా వెనకాడబోనని తనకు అత్యంత సన్నిహితంగా ఉండే ఓ పార్టీ నేతకు చెప్పినట్టు సమాచారం. జిల్లా అధ్యక్షుడిని మార్చేందుకు రాష్ట్ర అధ్యక్షుడికి రెండు రోజుల సమయం ఇస్తానని..ఒక వేళ మార్చకపోతే తానేంటో చూపిస్తానని రాజాసింగ్ అనడం పార్టీలో కలకలం రేపుతోంది. తాను మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నానని..17న తిరిగి వచ్చిన తర్వాత తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని ఆయన చెప్పినట్లు సమాచారం.ఇదంతా ఇలా ఉంటే మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఉన్న రఘునాథరావు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టికెట్ ఆశించారు. ఆయనకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వకపోగా జిల్లా అధ్యక్ష బాధ్యతల నుంచి కూడా తప్పించారు. కానీ మరో బీజేపీ నేత అంజిరెడ్డికి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం కల్పించారు. అంతేకాదు అంజిరెడ్డి భార్య గోదావరిని సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా నియమించడం రాష్ట్ర బీజేపీలో చర్చనీయాంశంగా మారింది.బీజేపీ కుటుంబ పార్టీ కాదని చెప్పుకునే మనం..ఒకే ఇంట్లో ఇద్దరికి అవకాశాలు ఇవ్వడమేంటని సొంత పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారట. అసలు మెదక్ జిల్లా ప్రజలకే పెద్దగా పరిచయం లేని అంజిరెడ్డిని నాలుగు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం ఏంటో అర్థం కావడం లేదంటున్నారట నేతలు. పైగా అంజిరెడ్డి సతీమణికి సంగారెడ్డి జిల్లా బాధ్యతలు అప్పగించడం కూడా చాలా మంది నేతలకు మింగుడు పడటం లేదట. ఓవైపు మెదక్ ఎంపీగా ఉన్న రఘునందన్‌రావుతో అంజిరెడ్డికి ఎప్పటినుంచో గ్యాప్ ఉందట.కొత్తగా కేంద్ర మంత్రి బండిసంజయ్‌తో కూడా అంజిరెడ్డికి పొసగడ లేదన్న టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఏరికోరి మరీ అంజిరెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పెట్టడం వెనుక అంతర్యమేంటని కమలం పార్టీ నేతలనే గుసగుసలు పెట్టుకుంటున్నారు. స్థానికంగా ఉన్న ఓ కీలక ప్రజాప్రతినిధి వ్యతిరేకించినప్పటికీ గోదావరికి జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వడం కూడా చర్చకు దారి తీస్తోంది.మరోవైపు పెద్దపల్లి, భువనగిరి జిల్లా అధ్యక్షుల నియామకం కూడా పార్టీలో అంతర్గతంగా పోరుకు దారితీసాయి. మరోవైపు షాద్‌నగర్ జిల్లా అధ్యక్ష పదవి విషయంలో ఎంపీ డీకే అరుణ, రంగారెడ్డి అధ్యక్ష పదవి విషయంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. తాను ఐదు పేర్లు సూచిస్తే పట్టించుకోకుండా ఆరో వ్యక్తి వైపు మొగ్గు చూపడంతో కొండా కోపంగా ఉన్నారని టాక్.అయితే మిగతా నేతల సంగతి ఎట్లున్నా..రాజాసింగ్ రూటే సెపరేట్. ఆయన ఇప్పటికే పలుసార్లు రాష్ట్ర బీజేపీ నాయకుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈసారి కాస్త బరస్ట్ అయిన రాజాసింగ్ తన దారి తాను చూసుకుంటారా లేక అధిష్టానం ఆయన డిమాండ్‌కు లొంగుతుందా అనేది వేచి చూడాలి మరి.

# ఎత్తులు.. పై ఎత్తులు
# పొలిటికల్ హీట్ పెంచుతున్న కామెంట్స్






**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్ మాత్రం ప్రతీరోజు క్లైమాక్స్‌ను తలపిస్తున్నాయి. రేపోమాపో ఎన్నికలు ఉన్నాయన్న ట్లుగా ఎత్తుకు పైఎత్తులు వేస్తూ పొలిటికల్ హీట్‌ను పెంచుతున్నాయి పార్టీలు.బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేస్తున్నారు. గులాబీ నేతలు అయితే రేవంత్ సీటుకే ఎసరు వచ్చిందని..బీఆర్ఎస్ఎల్పీ విలీనం అయ్యే పని కాదని కౌంటర్ ఇస్తున్నారు. దీంతో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా కొనసాగుతోన్న రాజకీయం ఆసక్తికరంగా మారింది.ప్రతిపక్ష బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అధికార పార్టీలోకి జంప్ అయినప్పటి నుంచి..లేటెస్ట్‌గా కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య సమావేశం వరకు పాలిటిక్స్ ఇంట్రెస్టింగ్‌గా కొనసాగుతున్నాయి. కారు పార్టీ నుంచి హస్తం పార్టీలో చేరిన పది ఎమ్మెల్యేల ఫిరాయింపుపై సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఉంటుందోనన్న ఉత్కంఠ ఉండనే ఉంది.ఇలాంటి సమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పొలిటికల్ ఫైట్ రోజుకో టర్న్ తీసుకుంటోంది. అధికార పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ ఆసక్తికర కామెంట్స్ చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య మీటింగ్ ఏర్పాటు చేసుకున్నప్పటి నుంచి హస్తం పార్టీ వ్యవహారాలను నిశితంగా పరిశీలిస్తోందట కారు పార్టీ.ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో రగిలిపోతున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దించేందుకు ప్లాన్ జరుగుతోందని..ఇందుకోసం 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కుంపటి పెట్టారని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.ఇది కాంగ్రెస్ సర్కార్ కూలిపోయేందుకు ఒక ఇండికేషన్ అంటున్నారు. ఎర్రబెల్లి వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీకి, రేవంత్‌ను దించేందుకు 25 మంది ఎమ్మెల్యేలు ఒక్కటయ్యారని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నదానికి ఎక్కడో లింక్ ఉందన్న టాక్ వినిపిస్తోంది.అధికార కాంగ్రెస్‌లో ఏదో జరగబోతోందని చెప్తుండగా..హస్తం పార్టీ మాత్రం రివర్స్ గేర్ వేస్తోంది. బీఆర్ఎస్ నుంచి మరికొంత మంది ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు వ్యూహాలను స్పీడప్ చేసిందట. ఢిల్లీ స్థాయిలో సీరియస్‌గా సంప్రదింపులు జరుపుతున్నట్టు టాక్ వినిపిస్తోంది. ఫిరాయింపులపై న్యాయ పరమైన చిక్కులు రాకుండా ఏకంగా బీఆర్ఎస్ఎల్పీనే కాంగ్రెస్‌లో విలీనం చేసుకునే ప్లాన్‌తో ముందుకెళ్తోందట హస్తం పార్టీ.బీఆర్ఎస్‌కు చెందిన 38 మంది ఎమ్మెల్యేల్లో ఇప్పటికే 10 మంది శాసనసభ్యులు అధికార కాంగ్రెస్‌లో చేరారు. అయితే ఫిరాయింపులపై బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. కోర్టు సూచనతో అసెంబ్లీ స్పీకర్ జంపింగ్ ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. దీంతో ఫిరాయింపుల ఎమ్మెల్యేల విషయంలో సుప్రీంకోర్టు నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న ఆందోళన అధికార కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతోంది. ఇప్పటికే చేరిన 10మంది ఎమ్మెల్యేలకు తోడు మరో 16 మంది ఎమ్మెల్యేలను చేర్చుకోవాలని ప్లాన్ చేస్తోందట కాంగ్రెస్. బీఆర్ఎస్ఎల్పీ విలీనం కావాలంటే 2/3 మెజారిటీ అవసరం. అంటే ఇంకో 16 ఎమ్మెల్యేలకు ఎర వేసి.. బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోందట. అట్లైతే న్యాయపరంగా ఎక్కడా చిక్కులు రావని కాంగ్రెస్ ప్లాన్‌గా తెలుస్తోంది.ఇప్పటికే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూడా వెనకాడిన గులాబీ పార్టీ..స్థానిక సంస్థల ఎన్నికల వరకు మరింత దెబ్బతింటుందని, కనీసం పోటీ చేసేందుకు ఆ పార్టీకి అభ్యర్థులు దొరకరన్నది హస్తం పార్టీ అంచనాగా చెబుతున్నారు. గ్రామస్థాయిలో బీఆర్ఎస్ పార్టీని పూర్తిస్థాయిలో వీక్ చేయాలనే స్కెచ్‌తో ఉందట అధికార కాంగ్రెస్ పార్టీ.ఇంతకీ రేవంత్‌కు వ్యతిరేకంగా 25 మంది ఎమ్మెల్యేలు గ్రూపు కడుతున్నారన్నది రియలా..వైరలా.? లేక 16 మంది కారు పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్ ఎల్పీని విలీనం చేసుకోబోతుందా.? ఇదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయం ఎటా ఉండబోతుందో చూడాలి మరి.

## హాట్ టాపిక్‌గా మారిన సోషల్ ఇంజనీరింగ్

**హైదరాబాద్ :** తెలంగాణలో సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు హాట్ టాపిక్ గా మారాయి. దీనికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణ కారణాలుగా చెప్పవచ్చు. తమ వర్గాల జనాభా లెక్కల కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కోరిన మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించింది. ఇటీవల సర్వే గణాంకాలను వెల్లడించింది.ప్రభుత్వ కులగణన లెక్కల ప్రకారం... తెలంగాణలో బీసీలు 56.33%, ఎస్సీలు 17.43%, ఎస్టీలు 10.45%, ఓసీలు 13.31% ఉన్నారు. ఏక సభ్య ఎస్సీ కమిషన్ ప్రకారం... ఎస్సీల్లోని 59 కులాలను మూడు గ్రూపులుగా విభజించి 15% రిజర్వేషన్లు ప్రకటించారు. ఈ సర్వే లెక్కలు తప్పంటూ విపక్ష పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీలు కొట్టిపారేస్తున్నాయి.ఎస్సీ, ఎస్టీలకు 27% రిజర్వేషన్లు పోగా...మిగిలిన 23% బీసీలకు కల్పిస్తారని ప్రచారం జరిగింది. అయితే ఈ ఊహాగానాలకు తెర దించుతూ బీసీలకు రాజకీయంగా, విద్య, ఉద్యోగాల్లో 42% రిజర్వేషన్ల కల్పించేందుకు మార్చి మొదటి వారంలో చట్టం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన ప్రకటన చేశారు. దీంతో ఈ విషయంలో బీఆర్ఎస్, బీజేపీలకు కాంగ్రెస్ చెక్ పెట్టగలిగిందని విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా రాష్ట్రం ఆమోదించిన చట్టాన్ని కేంద్రానికి పంపి 9వ షెడ్యూల్‌లో పొందుపరిచి తమిళనాడు తరహా రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ భావిస్తుంది.అయితే కాంగ్రెస్ కులగణన సర్వేను ప్రతిపక్షాలు టార్గెట్ చేశారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే లెక్కలే కరెక్ట్ అంటూ బీఆర్ఎస్ వాదిస్తోంది. కులగణన సర్వేలో బీసీలను తక్కువగా చూపారంటూ విపక్షాలు ఆరోపిస్తున్నాయి. బీసీల సంఖ్య గతం కంటే పెరిగిందని కాంగ్రెస్ వాదన. రిజర్వేషన్లపై చట్టం చేయనున్న కాంగ్రెస్ ప్రభుత్వం....ఈ అంశాన్ని జాతీయ అంశంగా మారుస్తున్నట్టు కనిపిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన చట్టంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందా? తమిళనాడు తరహా రిజర్వేషన్లకై కృషి చేస్తుందా? బీసీ రిజర్వేషన్లపై ఆ పార్టీ వైఖరి ఏంటి? అనేది ఉత్కంఠ రేపుతుంది.చేపట్టిన కులగణన సర్వే కేంద్రంలోని ఎన్డీఏను కలవరపెడుతుందని కాంగ్రెస్ వాదిస్తుంది. కులగణన లెక్కల ప్రకారం ఆయా వర్గాలకు రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాల్లో వారికి సమూచిత స్థానం కల్పిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు హామీ ఇస్తున్నారు. కులగణనతో దేశం దృష్టిని ఆకర్షించే ప్రయత్నం చేస్తుంది కాంగ్రెస్. తెలంగాణ బాటలో దేశంలోని ఇతర రాష్ట్రాల్లో కూడా కులగణన చేపట్టి మెజారిటీ వర్గాలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తారన్న చర్చ తెరపైకి వచ్చింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను అస్త్రంగా మార్చుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఆ పార్టీ దేశవ్యాప్తంగా ఈ అంశాన్ని లేవనెత్తేందుకు ప్రయత్నం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## బీజేపీ టార్గెట్ బీఆర్ఎస్...

**వరంగల్ :** తెలంగాణలో పట్టు సాధించేందుకు బీజేపీ కొత్త ఎత్తులు వేస్తోందా? బీఆర్ఎస్ టార్గెట్ గా ఇప్పటి నుంచి అడుగులు వేస్తోందా? సమయం, సందర్భం వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై మాటల దాడిని పెంచిందా? తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ఎందుకన్నారు? రేవంత్ సర్కార్ ఏడాదిగా ఇదే విషయాన్ని చెబుతోందా? ఇప్పుడు లెక్కలతో సైతం బయటపెట్టడంతో ఆ పార్టీ నేతలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నట్లు కనిపిస్తోంది.రాష్ట్రాన్ని పదేళ్లు బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని రేవంత్ సర్కార్ పదేపదే చెబుతోంది. అవన్నీ రాజకీయ విమర్శలుగా కారు నేతలు చెప్పడం మొదలుపెట్టారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు మిగులుగా ఉండేది తెలంగాణ. గడిచిన పదేళ్లలో ఖజానాను ఖాళీ చేసింది కేసీఆర్ సర్కార్. ఈ విషయాన్ని అధికార పార్టీ నేతలు పదే పదే చెబుతున్నారు.వారు చేసిన అప్పులకు ప్రతీ నెలా వడ్డీ వేల కోట్ల రూపాయలు వడ్డీ రూపంలో చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో అనేక ప్రాజెక్టులు కట్టామని, దానివల్లే తెలంగాణలో రైస్ అధికంగా పడుతోందంటూ కారు పార్టీ నేతలు మీడియా ముందు ఒకటే రీసౌండ్. బీఆర్ఎస్ అధికారం పోయిన తర్వాత ప్రాజెక్టు కుంగడం, వేల కోట్ల రూపాయలతో నిర్మించిన సచివాలయం పెచ్చులు ఊడడం మొదలైంది. దీంతో ఏం జరిగిందని తెలుసుకునేందుకు తెలంగాణ ప్రజలు ప్రయత్నం చేస్తున్నారు.బడ్జెట్ సందర్భంగా రాజ్యసభలో చర్చ జరిగింది. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ గురించి కీలక విషయాలు వెల్లడించారు. విభజన తర్వాత మిగులు బడ్జెట్ రాష్ట్రంగా వున్న తెలంగాణను అప్పుల కుప్పగా మార్చారని చెప్పుకొచ్చారు. విభజన చట్టం కింద ఇచ్చిన హామీలను కేంద్రం అమలు చేయడం లేదంటూ కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి రియాక్ట్ అయ్యారు.గడచిన పదేళ్లలో తెలంగాణకు కేంద్రం ఏమేమి చేసిందనేది వివరించారు.మెదక్‌లో తొలిసారి రైల్వేస్టేషన్, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ, నిజామాబాద్‌లో పసుపు బోర్డును కేంద్రం ఏర్పాటు చేసిందన్నారు. జహీరాబాద్‌లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు.సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, వరంగల్‌లో కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్కు, బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. భారత్ మాల ప్రాజెక్టు క్రింద నాలుగు గ్రీన్ కారిడార్లను తెలంగాణలో ఏర్పాటు చేశామని వివరించారు మంత్రి నిర్మల. జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను రికార్డు స్థాయిలో మంజూరు చేశామన్నారు. ఐదు వందే భారత్ రైళ్లను తెలంగాణలో ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు.రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలకు మొత్తం రూ. 2700 కోట్లు మంజూరు చేశామన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఎక్కడంటూ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ప్రశ్నించారు. మంత్రి నిర్మల మాటలన్నీ బీఆర్ఎస్ కే తగిలాయని అంటున్నారు అధికార పార్టీ నేతలు. మిగులు తెలంగాణను బీఆర్ఎస్ సర్కార్ అప్పుల కుప్పగా మార్చిందని గుర్తు చేస్తున్నారు. మొత్తానికి బీజేపీ సందర్భాన్ని బట్టి బీఆర్ఎస్ ను ఇరుకున పెట్టే ప్రయత్నం చేస్తుందని చెప్పవచ్చు.

## భయపెడుతన్న కొరియర్ స్కామ్

**నల్గొండ :** ఇటీవల కాలంలో సైబర్ మోసాలు పెరిగిపోయాయి. మీ కొరియర్ లో అక్రమ వస్తువులు ఉన్నాయంటూ ఫోన్ చేసి డబ్బు కాజేసేందుకు ప్రయత్నిసున్నారు. ఈ ఘటనల నేపథ్యంలో ప్రముఖ కొరియర్ సంస్థ ఫెడెక్స్... ప్రజలను అప్రమత్తం చేస్తూ కీలక ప్రకటన చేసింది. ఫెడెక్స్ ఉద్యోగుల పేరిట కొందరు మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ తరహా మోసాలతో బాధితులు ఆర్థికంగా, మానసిక నష్టపోతున్నారని పేర్కొంది.ఆర్థిక మోసగాళ్లు ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల ప్రతినిధులుగా చెబుతూ... మీ పార్సెల్‌లో అక్రమ వస్తువులు ఉన్నాయని తప్పుడు ఆరోపణలు చేస్తారు. బాధితులను నకిలీ పోలీస్ అధికారులతో బెదిరించి, న్యాయపరమైన చర్యలు లేదా డిజిటల్ అరెస్ట్ పేరుతో ముప్పుతిప్పలు పెడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించుకోవాలంటే తక్షణమే డబ్బు చెల్లించాలని సైబర్ నేరగాళ్లు ఒత్తిడి తెస్తారు. వెంటనే డబ్బు పంపాలని, లేకపోతే అరెస్టు చేస్తామని హడావుడి చేస్తారు. ముందు కొంత మొత్తం చెల్లించాలని ఓ లింక్ పంపుతారు. డబ్బులు పంపిస్తే ...ఇక మోసగాళు అదృశ్యమవుతారు. బాధితులు పూర్తిగా నష్టపోతారు.

### ఫెడెక్స్ సూచనలు

ఫెడెక్స్ ఎప్పుడూ అనవసరమైన ఈ-మెయిల్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా మీ వ్యక్తిగత సమాచారం లేదా అకౌంట్ వివరాలు కోరదు. ఫెడెక్స్ పోలీసు అధికారులతో ఎలాంటి సంబంధం కలిగి ఉండదు. వారి తరఫున చర్యలు తీసుకోదు. తెలియని నంబర్ల నుంచి వచ్చే కాల్స్‌తో జాగ్రత్తగా ఉండాలి. ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో బెదిరింపులు వచ్చినా నమ్మవద్దు. ఎవరైనా ఫెడెక్స్ లేదా కొరియర్ సంస్థల పేరిట బెదిరిస్తూ డబ్బు అడిగితే, వెంటనే పోలీసులకు లేదా సైబర్ క్రైమ్ విభాగానికి తెలియజేయండి. ఎవరైనా మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయండి లేదా ఇఎవతీఇతీతిఎవ.ఇనీల.తిని వెబ్‌సైట్‌లో రిపోర్ట్ చేయండి.

ముఖ్యమైన చిట్కాలు

ఫెడెక్స్ లేదా ఇతర కొరియర్ సంస్థల పేరుతో అనవసరమైన సందేశాలు, కాల్స్ వచ్చినప్పుడు జాగ్రత్తగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద సమాచారం ఉంటే, అధికారిక కస్టమర్ కేర్ ద్వారా నిర్ధారించుకోవాలి. పూర్తి సమాచారం తెలుసుకునే వరకు, డబ్బులు పంపకండి లేదా వ్యక్తిగత సమాచారం తెలియజేయవద్దు.

మోసాలకు గురైతే, స్థానిక పోలీసులకు తెలియజేయండి లేదా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించండి.

# డయాబెటిస్ పేషెంట్లకు





భారతదేశంలో ఉత్తరాది వారితో పోలిస్తే అన్నం ఎక్కువగా తినేది దక్షిణాది రాష్ట్రాల ప్రజలే. రోజులో కనీసం ఒక్కపూటైనా అన్నం తినకుండా ఉండలేరు. ఏ రకం కూరలైనా అన్నంతోనే కలుపుకుని తినడం అలవాటు. అయితే, ఈ 5 రకాల ఆహార పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో అన్నంతో కలిపి తినకండి..

డయాబెటిస్ రోగుల సంఖ్య మన దేశంలో నానాటికీ విపరీతంగా పెరిగిపోతోంది. ఇందుకు ప్రధాన కారణాల్లో ఒకటి అన్నం అధికంగా తినటం. అందుకే డయాబెటిస్ పేషెంట్లకు అన్నం తినడం తగ్గించాలని సూచిస్తుంటారు. ఎందుకంటే, అన్నంలో కార్బోహైడ్రేట్లు, స్టార్చ్ అధికంగా ఉంటాయనే సంగతి అందరికీ తెలిసిందే. ఇక ఉత్తరాది వారితో పోలిస్తే అన్నం ఎక్కువగా తినేది దక్షిణాది రాష్ట్రాల ప్రజలే. రోజులో కనీసం ఒక్కపూటైనా అన్నం తినకుండా ఉండలేరు. కొందరికి మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనంలో కూడా అన్నం తప్పక ఉండాల్సిందే. ఏ కూరనైనా అన్నంతోనే కలిపి తినడం చాలామందికి అలవాటు. అయితే, ఈ 5 రకాల ఆహార పదార్థాలను అన్నంతో కలిపి అస్సలు తినకండి. లేకపోతే మీకూ డయాబెటిస్ వచ్చే ప్రమాదముంది.

**అన్నం, రోటీ..**

ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, అన్నం, రోటీని ఎప్పుడూ కలిపి తినకూడదు. ఈ రెండింటిలోనూ గ్లైసెమిక్ చాలా ఎక్కువగా ఉండటం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెరుగుతుంది. దీనివల్ల మధుమేహం నుంచి ఊబకాయం వరకు అనేక వ్యాధులు సంభవించవచ్చు. అదే కాకా ఈ రెండింటినీ కలిపి జీర్ణం చేసుకోవడం చాలా కష్టంగా మారుతుంది. అందువల్ల ఉబ్బరం, గ్యాస్ మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది.

**అన్నం, బంగాళాదుంపలు తినవద్దు.**

బియ్యంతో బంగాళాదుంపలు తినడం ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. ఈ రెండింటిలోనూ పెద్ద మొత్తంలో కార్బోహైడ్రేట్లు, కేలరీలు ఉంటాయి. ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులను రాకూడదని కోరుకోకపోతే ఈ రెండింటినీ కలిపి తినడం మానుకోండి. మీకు ఎటువంటి ఆరోగ్య సమస్య లేకపోతే తక్కువ పరిమాణంలో కలిపి తినవచ్చు.

**అన్నంతో పండ్లు..**

కొంతమంది అన్నం తినే ముందు లేదా వెంటనే ఏదైనా పండు తింటారు. అయితే ఇలా చేయడం మీ ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా మీ జీర్ణక్రియ సరిగా లేకపోతే ఈ కాంబినేషన్‌ను అస్సలు ప్రయత్నించకూడదు. అన్నం, పండ్లను కలిపి తింటే మీ జీర్ణక్రియ దెబ్బతిని కడుపు సంబంధిత సమస్యలు వస్తాయి.

**అన్నం తిన్నాక టీ..**

కొంతమందికి ఆహారం తిన్న వెంటనే టీ తాగే అలవాటు ఉంటుంది. ఈ అలవాటు మీ ఆరోగ్యానికి ఏ విధంగానూ మంచిది కాదు. ఒకవేళ ఈ అలవాటుంటే, మధ్యాహ్న భోజనం లేదా రాత్రి భోజనంలో అన్నం తిన్నాక వెంటనే టీ తాగడం మానుకోండి. లేకపోతే కడుపులో ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా జీర్ణశక్తి తక్కువగా ఉన్నవారు పొరపాటున కూడా ఇలా చేయవద్దు.

**అన్నంతో సలాడ్..**

పప్పు-బియ్యం, సలాడ్ ఒక అద్భుతమైన భోజనం. అన్నంతో సలాడ్ తినడం వల్ల ఎటువంటి హాని లేదు. కానీ జీర్ణక్రియ సరిగా లేని వారు అన్నం, సలాడ్ కలిపి తినకూడదు. ఎందుకంటే, అన్నంతో కలిపి పచ్చి సలాడ్‌ను తిన్నప్పుడు జీర్ణం చేసుకోవడానికి జీర్ణవ్యవస్థకు కష్టంగా మారుతుంది. జీర్ణక్రియ బలహీనంగా ఉన్న వ్యక్తులకు ఈ ఆహారపదార్థాలు కొత్త వ్యాధులను తెచ్చిపెడతాయి.

# నడవడానికి ముందు, తరువాత ఈ పనులు చేయకుంటే పొట్ట అంగుళం కూడా



క్రమం తప్పకుండా నడవడం వల్ల గుండె బలపడుతుంది. శరీర కొవ్వు తగ్గుతుంది. కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం లభిస్తుంది. మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కానీ, నడిచేటప్పుడు వేడెక్కడం, నడిచిన తర్వాత చల్లబరచడం ఎందుకు అవసరమో ఇప్పుడు తెలుసుకుందాం..

వాకింగ్‌కు ముందు వార్మ్ అప్, వాకింగ్ తర్వాత కూల్ డూన్ వ్యాయామాలు చేయడం ముఖ్యం. వార్మ్-అప్ అంటే శరీరాన్ని క్రమంగా కదలికకు సిద్ధం చేయడం, కూల్-డౌన్ అంటే వ్యాయామం తర్వాత శరీరాన్ని క్రమంగా విశ్రాంతికి అనుగుణంగా మార్చడం. వార్మ్ అప్ రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. అయితే, కూల్-డౌన్ కండరాల ఉద్రిక్తతను తగ్గిస్తుంది. ఈ రెండు ప్రక్రియల ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..

**వార్మప్**

నడవడానికి ముందు వేడెక్కడం శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు అకస్మాత్తుగా వేగంగా నడవడం ప్రారంభిస్తే, అది మీ శరీరానికి పెద్ద షాక్ ఇస్తుంది. మీ కండరాలపై అనవసరమైన ఒత్తిడిని కలిగిస్తుంది. వార్మ్-అప్ రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. కండరాలకు అవసరమైన వేడిని అందిస్తుంది. కీళ్ళు, కండరాలు సరళంగా మారతాయి, తద్వారా గాయం ప్రమాదం తగ్గుతుంది. హృదయ స్పందన రేటు క్రమంగా పెరుగుతుంది. కండరాలపై ఆకస్మిక ఒత్తిడిని నివారిస్తుంది.

**కూల్-డౌన్ వ్యాయామాలు**

నడిచిన వెంటనే ఆపడం వల్ల శరీరంపై ఒత్తిడి పెరిగి హృదయ స్పందన రేటు అకస్మాత్తుగా తగ్గుతుంది. దీని వలన అలసట, కండరాల నొప్పి, తలతిరుగుతున్నట్లు అనిపిస్తుంది. కూల్-డౌన్ వ్యాయామాలు క్రమంగా కండరాలపై ఒత్తిడిని తగ్గిస్తుంది. హృదయ స్పందన రేటు, రక్తపోటు నియంత్రించబడతాయి. కండరాలు బలంగా మారుతాయి. శరీరం దాని సహజ సమతుల్యతను సులభంగా తిరిగి పొందేందుకు వీలు కల్పిస్తుంది.

# మెదడు ఆరోగ్యం విషయంలో ఏ డ్రై ఫ్రూట్ ఎక్కువ ప్రభావవంతంగా పనిచేస్తుంది..?

సాక్షి లైఫ్ : మెదడు మన శరీరంలోని అతి ముఖ్యమైన భాగం, ఇది ఆలోచించే, అర్థం చేసుకునే, పని చేసే సామర్థ్యాన్ని నియంత్రిస్తుంది. అందువల్ల, దానికి సరైన పోషకాహారం అందించడం చాలా ముఖ్యం. బాదం, వాల్‌నట్‌లు రెండూ మెదడుకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కానీ మెదడు ఆరోగ్యం విషయంలో ఏ డ్రై ఫ్రూట్ ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది..? ఏది తింటే బెటర్ అనేది ఇప్పుడు తెలుసుకుందాం..



**బాదం,వాల్‌నట్స్..**

బాదం, వాల్‌నట్‌లు రెండూ మెదడుకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. కానీ అది జ్ఞాపకశక్తి గురించి అయితే, ఏ డ్రై ఫ్రూట్ ఎక్కువ ప్రభావవంతంగా ఉంటుంది. మన మెదడును పదునుగా, ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఏది తీసుకోవడం మరింత ప్రయోజనకరం..?

**బాదం, వాల్‌నట్స్‌లో ఏది మంచిది..?**

బాదం,వాల్‌నట్‌లు రెండూ మెదడుకు మేలు చేస్తాయి. కానీ ఏది తినడం వల్ల ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకోవడానికి, వాటి పోషకాలు, ప్రభావాలను పోల్చడం చాలా ముఖ్యం.

ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు: బాదం కంటే వాల్‌నట్స్‌లో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. ఒమేగా-3 మెదడుకు చాలా ముఖ్యమైనది ఎందుకంటే ఇది నాడీ కమ్యూనికేషన్‌ను మెరుగుపరుస్తుంది. తద్వారా జ్ఞాపకశక్తిని పదునుపెడుతుంది. అందువల్ల, బాదం కంటే వాల్‌నట్స్ మెదడుకు ఎక్కువ ప్రయోజనకరంగా ఉండవచ్చు.

విటమిన్ "ఇ" : బాదంలో వాల్‌నట్స్ కంటే విటమిన్ "ఇ"ఎక్కువగా ఉంటుంది. విటమిన్ "ఇ" అనేది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఇది మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడుతుంది. ఇది జ్ఞాపకశక్తిని కాపాడుకోవడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడుతుంది.

యాంటీఆక్సిడెంట్లు: బాదం కంటే వాల్‌నట్స్‌లో ఎక్కువ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ యాంటీఆక్సిడెంట్లు మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. వృద్ధాప్యంతో సంబంధం ఉన్న మెదడు సమస్యలను నివారిస్తాయి. కేలరీలు, కొవ్వు: బాదం, వాల్‌నట్‌లు రెండింటిలోనూ కేలరీలు, కొవ్వు అధికంగా ఉంటాయి, కానీ వాల్‌నట్‌లలో మెదడుకు మేలు చేసే ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి.

# పాలిసిస్టిక్ ఓవరీ వ్యాధి ఉన్నప్పుడు గర్భం దాల్చడం సాధ్యమవుతుందా?



సాక్షి లైఫ్ : ఇటీవల కాలంలో చాలా మంది మహిళలు పీసీఓడీ సమస్యతో బాధపడుతున్నారు. ఇది ఒక రకమైన వ్యాధి, దీనిలో ఒకరు అనేక రకాల సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. ఈ సమయంలో, గర్భధారణ గురించి స్త్రీల మనస్సులో అనేక ప్రశ్నలు ఉంటాయి. నిరంతరం క్షీణిస్తున్న జీవనశైలి కారణంగా, ఈ రోజుల్లో ప్రజలు అనేక రకాల సమస్యలకు గురవుతున్నారు.

ఊబకాయం, మధుమేహం, బిపి వంటి సమస్యలతో బాధపడుతున్నారు. అదే సమయంలో మహిళలు కూడా వారి జీవనశైలి సరిగాలేకపోవడం, ఆహారపు అలవాట్లు సరిగాలేని కారణంగా తీవ్రమైన వ్యాధులకు గురవుతున్నారు. పీసీఓడీ అనేది మహిళల్లో వచ్చే ఒక వ్యాధి, దీని కారణంగా వారు అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ముఖ్యంగా ఈ కారణాల వల్ల, వారు గర్భం దాల్చడంలో చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పీసీఓడీతో గర్భం దాల్చవచ్చా లేదా అనే ప్రశ్న చాలా మంది మహిళల మనస్సులో తలెత్తుతోంది.

ఒక స్త్రీ ఈ వ్యాధితో బాధపడుతుంటే, ప్రారంభంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. కానీ ఈ వ్యాధి పెరిగే కొద్దీ, దాని లక్షణాలు కూడా కనిపించడం ప్రారంభిస్తాయి. ఈ కింది లక్షణాల ద్వారా మీరు పీసీఓడీని గుర్తించవచ్చు.

ముఖం, శరీరంపై దద్దుర్లు
పీరియడ్స్ టైమింగ్ మారడం
ముఖం మీద జుట్టు పెరగడం
కడుపులో నొప్పి
బరువు పెరగడం
తలనొప్పిజి
నల్లటి మచ్చలు ఉండటం
జుట్టు రాలడం

పీసీఓడీ ఉంటే గర్భం దాల్చడం వల్ల కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశాలున్నాయి. నిజానికి, పీసీఓడీ కారణంగా, శరీరంలో ఈస్ట్రోజెన్ స్థాయి తగ్గుతుంది. ఆండ్రోజెన్ స్థాయి పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో, కొంతమంది మహిళలు ఈ వ్యాధితో గర్భం దాల్చడం అసాధ్యమని భావిస్తారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. పీసీఓడీ సమస్య ఉన్నప్పుడు గర్భం దాల్చడం కష్టమే అయినప్పటికీ, అది అసాధ్యం కాదు. హార్మోన్లను నియంత్రించడం ద్వారా మందుల సహాయంతో పీసీఓడీ సమస్య ఉన్న మహిళలు సులభంగా గర్భం దాల్చవచ్చు.

## బిజినెస్

### గ్రోక్ 3 లాంచ్‌పై మస్క్ ట్వీట్: భూమిపైన..




ప్రపంచ కుబేరుడు.. టెస్లా చీఫ్ 'ఇలాన్ మస్క్' 'గ్రోక్ 3' లాంచ్‌కు సంబంధించి కీలక ప్రకటన చేశారు. సోమవారం రాత్రి 8 గంటలకు (భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 9:30 గంటలకు) లైవ్ డెమోతో దీనిని లాంచ్ చేయనున్నట్లు ఎక్స్ (ట్విటర్) ఖాతాలో పేర్కొన్నారు. ఇది భూమి మీద అత్యంత తెలివైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని అన్నారు. చాట్‌జీపీటీకి ప్రత్యర్థిగా వచ్చిన గ్రోక్.. ప్రారంభం నుంచి మంచి ఆదరణ పొందుతోంది. ఎక్స్‌ఏఐ రూపొందిన ఈ గ్రోక్ త్వరలోనే.. 'గ్రోక్3'గా రానుంది. అయితే ఇదెలా పనిచేస్తుంది, దీనికి సంబంధించిన వివరాలు అధికారికంగా వెల్లడి కాలేదు. ఇది టెక్స్ట్-టు-వీడియో వంటి లేటెస్ట్ ఫీచర్స్ పొందనున్నట్లయితే.. ఇప్పుడు వినియోగంలో ఉన్న ఓపెన్‌ఏఐ, గూగుల్ జెమిని, మెటా ఏఐ వంటి వాటికి గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది. గ్రోక్ 3 అభివృద్ధి చివరి దశలో ఉందని.. ఒకటి లేదా రెండు వారాల్లో అందుబాటులోకి వస్తుందని మస్క్ చెప్పారు. అయితే లైవ్ డెమో త్వరలోనే విడుదలకానుంది. అన్ని రంగాల్లోనూ ఏఐ తన హవా కొనసాగిస్తున్న వేళ 'గ్రోక్ 3' లాంచ్ అధిక ప్రజాదరణ పొందే అవకాశం ఉందని టెక్ నిపుణులు చెబుతున్నారు.

### గోల్డ్ బాండ్లకు గుడ్‌బై

పసిడిలో మదుపు చేయాలనుకునే మదుపరులకు నిన్న మొన్నటి వరకు సావరిన్ గోల్డ్ బాండ్స్ (ఎస్‌జీబీ) మంచి పెట్టుబడి సాధనం. అయితే మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో ఈ బాండ్స్ జారీకి ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టింది. మరి ఇప్పుడు డిజిటల్ ఫార్మాట్‌లో పసిడిలో మదుపు చేయాలనుకునే మదుపరుల ముందు ఉన్న మార్గాలు ఏమిటి? అయితే ఇది మీ కోసమే.. బంగారానికి, మన సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది. వీసమెత్తు బంగారమైనా లేకుండా మన దేశంలో ఏ ఇంట్లో, ఏ శుభకార్యం జరగదంటే అతిశయోక్తి కాదు. అటు స్టేటస్ సింబల్‌గానే గాక, పెట్టుబడి సాధనంగానూ మన దేశంలో పసిడికి విపరీతమైన డిమాండ్ ఉంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజల పొదుపులో కొంత మొత్తాన్ని అయినా డిజిటల్ గోల్డ్ వైపు మళ్లించే ఉద్దేశంతో ప్రభుత్వం 2015లో సావరిన్ గోల్డ్ బాండ్స్ (ఎస్‌జీబీ) పథకం తీసుకొచ్చింది. గత పదేళ్లలో ఈ పథకం కింద 67 విడతలుగా 14.7 కోట్ల యూనిట్ల ఎస్‌జీబీలను ప్రభుత్వం జారీ చేసింది. అయితే మొన్నటి కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం ఎస్‌జీబీ పథకానికి ఫుల్‌స్టాప్ పెట్టింది. దీంతో డిజిటల్ ఫార్మాట్‌లో పసిడిలో మదుపు చేయాలనుకునే మదుపరులకు ఒక మార్గం మూసుకుపోయింది. మరోవైపు జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధర రికార్డులు సృష్టిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) మేలిమి బంగారం 2,900 డాలర్లకు అటుఇటూగా ఉంది. దేశీయ మార్కెట్‌లోనూ 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం రూ.86,000-88,000 మధ్య తచ్చాడుతోంది.

# పిల్లల ఇన్‌స్టా అకౌంట్స్..
# ఇకపై పేరెంట్స్ కంట్రోల్ చేయవచ్చు

నడవడం మొదలుపెట్టీపెట్టగానే అరచేతిలో ఫోన్ ఉండాల్సిందే అంటున్నారు నేటి తరం పిల్లలు. స్కూల్‌కు వెళ్లే పిల్లల నుంచి ప్రతి ఒక్కరికీ ఇన్‌స్టా అకౌంట్ ఉండటం అనేది ప్రస్తుతం కాలంలో సర్వసాధారణ విషయం. ఇంట్లో ఉన్నంతసేపు ఫోన్ చేతిలో పట్టుకుని రీల్స్ స్క్రోల్ చేయడం లేదా క్రియేట్ చేయడం ఇప్పటి పిల్లల అలవాటు. పెద్దలు వారి పనిలో వారుంటే చడీ చప్పుడూ లేకుండా ఒకే చోట కూర్చుని గంటల తరబడి అలా సోషల్ మీడియా మేనియాలో కొట్టుకుపోతుంటారు. ఎలాంటి కంటెంట్ వీక్షిస్తున్నారు? ఎవరితో కమ్యునికేట్ అవుతున్నారు? అనేది అందరు తల్లిదండ్రులకి తెలుసుకోవడం సాధ్యంకాదు. ఇది దృష్టిలో ఉంచుకుని పిల్లల ఆన్‌లైన్ భద్రత కోసం ఇన్‌స్టాగ్రామ్ భారతదేశంలో టీన్ అకౌంట్‌లను ప్రారంభించింది. మరి, ఈ ఫీచర్ ఏంటి ? పేరెంట్స్ పిల్లల అకౌంట్స్ కంట్రోల్ చేసేందుకు ఎలా యాక్టివేట్ చేసుకోవాలి?

**టీన్ అకౌంట్స్ అంటే ఏమిటి ?**

మెటా ప్రవేశపెట్టిన ఈ టీన్ అకౌంట్స్ ఫీచర్ 16 ఏళ్లలోపు టీనేజర్లకు భద్రతా సెట్టింగ్‌లను వర్తింపజేస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్‌లో వారి పిల్లల కార్యకలాపాలను పర్యవేక్షించడానికి పేరెంట్స్‌కు కొన్ని ప్రత్యేక టూల్స్ అందిస్తుంది. ఫాలో అవుతున్న ఖాతాల పోస్టులు మాత్రమే వీక్షించగలరు. ట్యాగ్ చేయగలరు. ఫాలో/ కనెక్ట్ అయిన ఖాతాలతోనే కాంటాక్స్ కాగలిగేలా మెసేట్ సెట్టింగ్స్ ఉంటాయి. తల్లిదండ్రులు యాక్సెప్ట్ చేశాకే ఏ కొత్త ఖాతానైనా ఫాలో చేయగలరు.



సెన్సిటివ్ కంటెంట్ కంట్రోల్ ఉండటం వల్ల అసభ్యకరమైన, హానికరమైన కంటెంట్, కామెంట్స్ ఇలాంటి ఖాతాల్లో నిషేధం. ఒక రోజులో 60 నిమిషాల కంటే ఎక్కువసేపు వాడితే పేరెంట్స్‌కు అలర్ట్ మెసేజ్ వస్తుంది. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకూ ఆటోమేటిగ్గా స్లీప్ మోడ్ ఆన్ అవుతుంది. ఆ సమయంలో నోటిఫికేషన్లు మ్యూట్ అయిపోతాయి.

**పిల్లల ఇన్‌స్టా ఖాతాను ఇలా కంట్రోల్ చేయాలి?**

తల్లిదండ్రులు లేదా సంరక్షకులు పిల్లల ఖాతాలు కంట్రోల్లోకి తెచ్చుకోవాలంటే తప్పనిసరిగా వారికీ ఇన్‌స్టాలో ఖాతా ఉండితీరాలి. తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలంటే వ్యక్తిగత ఖాతా ప్రొఫైల్ ఓపెన్ చేసి అందులో ఉన్న Settings and activity" Family center ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. తర్వాత మీ పిల్లల ఖాతాను ఎంచుకోగానే వారి అకౌంట్‌కు రిక్వెస్ట్ వెళుతుంది. వారు యాక్సెప్ట్ చేశాకే ఖాతా పేరెంట్స్ కంట్రోల్లోకి వస్తుంది. వారు ఇతరులకు ఏం మెసేజ్ చేశారనేది చదవలేరు. కానీ, వారం రోజుల ముందు వరకూ మీ పిల్లలు ఎవరెవరితో ఛాట్ చేశారనే సంగతి తెలుస్తుంది. టైమ్ లిమిట్, స్లీప్ మోడ్ సెట్టింగ్స్‌లో మార్పులు చేసుకునే సదుపాయం ఉంది.

**పేరెంట్స్ అనుమతి లేకపోతే ఇవి చేయలేరు..**

తల్లిదండ్రులు ఓకే చెయ్యకుపండా పిల్లలు తమ ఖాతాను ప్రైవేటు అకౌంట్‌గా మార్చుకోలేరు. ఒకవేళ Account Privacyపై క్లిక్ చేసినా ఆల్రెడీ Private Account ఆప్షన్ ఎనేబుల్‌లో ఉన్నట్టు కనిపిస్తుంది. డిజేబుల్ చేయాలని ట్రై చేస్తే పేరెంట్స్ అకౌంట్ సెలెక్ట్ చేసుకోవాలని చూపిస్తుంది. Add Parent ఆప్షన్ పైనా క్లిక్ చేసి తర్వాత Continue ఎంచుకోవాలి. అప్పుడు పేరెంట్స్‌కు మీ రిక్వెస్ట్ వెళుతుంది. వారు ఓకే చేస్తేనే టీన్ అకౌంట్ నుంచి పబ్లిక్ అకౌంట్‌గా ఛేంజ్ అవుతుంది.

# ట్రంప్ నిర్ణయాల ఎఫెక్ట్..
# అమెరికాలో అమ్మకానికి భారీగా ఇళ్లు!

అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత.. డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ఇతర దేశాలను మాత్రమే కాకుండా, ఆ దేశ ప్రజలను కూడా భయపెడుతున్నాయి. దీంతో వాషింగ్టన్ డీసీలో రియల్ ఎస్టేట్ మార్కెట్ పతనం జరగనున్నట్లు భావించి.. వేల ఇళ్లను అమ్మకానికి ఉంచారు. దీనికి సంబంధించిన సోషల్ మీడియా పోస్టులు కూడా నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. వాషింగ్టన్ డీసీలో గత 14 రోజుల్లోనే 4,271 కంటే ఎక్కువ ఇళ్ళు అమ్మకానికి ఉంచినట్లు.. ఒక ఎక్స్ యూజర్ పేర్కొంటూ.. "ఎలుకలు పారిపోతున్నాయి" అని అన్నారు. నగరవాసులు తమ వస్తువులను సర్దుకుని.. సామూహికంగా నగరం విడిచి వెళ్తున్నారని అన్నారు. వలసలకు కారణం.. ఇలాన్ మస్క్ నేతృత్వంలోని 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ' అని చెబుతున్నారు. నగరంలో, ఆ చుట్టుపక్కల అమ్మకానికి ఉన్న 14,825 ఇళ్లను చూపించే ఫోటోలను కూడా షేర్ చేశారు. నగరంలో 500 కంటే ఎక్కువ ఇల్లు రూ. 8 కోట్ల కంటే ఎక్కువ ధరకు అమ్మకానికి ఉన్నాయని.. అమెరికన్లను సురక్షితంగా ఉంచే విధానాలపై పనిచేసే థింక్ ట్యాంక్ అయిన సెంటర్ ఫర్ సెక్యూరిటీ పాలసీలో పనిచేస్తున్న సీనియర్ విశ్లేషకుడు పేర్కొన్నారు. ఆన్‌లైన్ రియల్ ఎస్టేట్ మార్కెట్‌ప్లేస్ అయిన 'జిల్లో'లో అమ్మకానికి ఉన్న ఇళ్ల జాబితాలను మరో ఎక్స్ యూజర్ షేర్ చేసాడు. ఏడు రోజులలో 201, 14 రోజులలో 378, 30 రోజులలో 706, 90 రోజులలో 1,198 కొత్త ఇళ్లు అమ్మకానికి ఉన్నట్లు



పేర్కొన్నాడు. దీనికి సంబంధించిన కొన్ని ఫోటోలను కూడా షేర్ చేసాడు.

# చాంపియన్స్ ట్రోఫీకి ముందు
# భారత్‌కు గట్టి షాక్.. అసలైనోడే దూరం

ప్రతిష్టాత్మక చాంపియన్స్ ట్రోఫీ కోసం సన్నద్ధం అవుతోంది భారత జట్టు. మరో మూడ్రోజుల్లో మెగా టోర్నీ మొదలు కానుండటంతో టీమిండియా ఆటగాళ్లంతా ప్రాక్టీస్‌లో మునిగిపోయారు. ఈ టోర్నమెంట్ కోసం ఇప్పటికే దుబాయ్‌కు చేరుకున్న రోహిత్ సేన.. నెట్స్‌లో తీవ్రంగా చెమటోడ్చుతోంది. మరో ఐసీసీ కప్పును ఎగరేసుకుపోవాలని చూస్తోంది. రోహిత్-కోహ్లీకి మరో ట్రోఫీని బహుమతిగా ఇవ్వాలని ఆటగాళ్లంతా కసి మీద ఉన్నారు. ఈ తరుణంలో జట్టుకు ఊహించలేని షాక్ తగిలింది. అదేంటో ఇప్పుడు చూద్దాం..

**ఇలా అయిందేంటి?**

యంగ్ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు గాయమైంది. చీలమండ గాయంతో బాధపడుతున్న కుర్ర బ్యాటర్.. ఈ కారణంగా రంజీ ట్రోఫీ సెమీఫైనల్ నుంచి తప్పుకున్నాడు. దీంతో అతడు చాంపియన్స్ ట్రోఫీలో ఆడటం కూడా అనుమానంగా మారింది. ఆ టోర్నమెంట్‌కు ప్రకటించిన స్క్వాడ్‌లో జైస్వాల్ లేదు. కానీ ట్రావెలింగ్ రిజర్వ్‌లో ఒకడిగా ఉన్నాడు. ఎవరైనా ఆటగాళ్లు గాయపడితే అతడ్ని రీప్లేస్ చేయాలని బీసీసీఐ భావించింది. కానీ ఇప్పుడు అతడే ఇంజ్యూరీ బారిన పడటంతో బోర్డు పెద్దలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని తెలుస్తోంది.

**రీప్లేస్‌మెంట్ ఎవరు?**



గాయపడిన జైస్వాల్‌ను బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు తరలిస్తున్నారని సమాచారం. ముంబై జట్టు తరఫున ప్రాక్టీస్ చేస్తుండగా అతడి ఎడమ కాలి చీలమండకు గాయమైందట. పాత గాయమే తిరగబెట్టిందని తెలుస్తోంది. ఎన్‌సీఏలో అతడు కొన్నాళ్ల పాటు పునరావాసంలో ఉంటాడని, కోలుకున్నాక తిరిగి ప్రాక్టీస్ మొదలుపెడతాడని క్రికెట్ వర్గాల సమాచారం. జైస్వాల్ గాయం కారణంగా చాంపియన్స్ ట్రోఫీ నాన్ ట్రావెలింగ్ రిజర్వ్ లిస్ట్‌లో మరో ఆటగాడ్ని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నాయి. మరి.. జైస్వాల్ స్థానంలో ఎవర్ని రీప్లేస్ చేస్తారో చూడాలి.

### కీలక మ్యాచ్‌లకు ఆతిథ్యమివ్వనున్న హైదరాబాద్

ఐపీఎల్-2025 సీజన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్ హోం గ్రౌండ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. మార్చి 23న ఉప్పల్ స్టేడియంలో జరిగే పోరులో గతేడాది రన్నరప్ సన్‌రైజర్స్ హైదరాబాద్.. రాజస్తాన్ రాయల్స్‌ను ఢీకొంటుంది. అదే రోజు ఆదివారం చెన్నై వేదికగా ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ జరుగుతుంది. చాంపియన్స్ ట్రోఫీ ముగిసిన 12 రోజుల తర్వాత ఐపీఎల్ మొదలవుతుంది. మే 25న ఫైనల్‌కు కూడా కోల్‌కతానే వేదిక కానుండగా... క్వాలిఫయర్ 1, ఎలిమినేటర్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లోనే జరుగుతాయి. పది జట్లు పాల్గొనే ఈ టోర్నీలో పది టీమ్‌ల సొంత మైదానాలతో పాటు రెండు ఇతర వేదికలు (ధర్మశాల, గువహటి) కలిపి మొత్తం 12 చోట్ల లీగ్‌ను నిర్వహిస్తారు. రాజస్తాన్ రాయల్స్ టీమ్‌కు గువహటి తమ రెండో సొంత వేదిక కాగా...ప్రతీ ఏడాదిలాగే ఈ సారి కూడా పంజాబ్ కింగ్స్ తమ మూడు హోం మ్యాచ్‌లను ధర్మశాలలో ఆడుతుంది.



## స్పోర్ట్స్

### రిటెన్షన్ జాబితా విడుదల.. అత్యధికంగా ఆస్ట్రేలియా ప్లేయర్లను అట్టిపెట్టుకున్న ఫ్రాంచైజీలు



ఫిబ్రవరి 19న జరుగనున్న డ్రాఫ్ట్‌కు (వేలం) ముందు మేజర్ లీగ్ క్రికెట్ ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను (విదేశీ ఆటగాళ్లు) ప్రకటించాయి. ఈ లీగ్‌లో పాల్గొనే ఆరు ఫ్రాంచైజీలు మొత్తం 23 మంది విదేశీ స్టార్లను అట్టిపెట్టుకున్నాయి. ఫ్రాంచైజీలు అత్యధికంగా ఆస్ట్రేలియా ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. ఈ జట్టు నుంచి ఏడుగురు ఆటగాళ్లను ఫ్రాంచైజీలు అట్టిపెట్టుకున్నాయి. సౌతాఫ్రికా, వెస్టిండీస్, న్యూజిలాండ్ నుంచి చెరో నలుగురు ఆటగాళ్లను ఫ్రాంచైజీలు రీటైన్ చేసుకున్నాయి. డిఫెండింగ్ ఛాంపియన్ వాషింగ్టన్ ఫ్రీడం అత్యధికంగా 6 మంది విదేశీ స్టార్లను రీటైన్ చేసుకుంది. రిటైన్ చేసుకున్న వారిలో కెప్టెన్ స్టీవ్ స్మిత్, విధ్వంసకర ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్, ఆసీస్ ఆటగాడు జాక్ ఎడ్వర్డ్స్, మార్కో జన్సెన్, లోకీ ఫెర్గూసన్, రచిన్ రవీంద్ర ఉన్నారు. గత సీజన్ రన్నరప్ శాన్ ఫ్రాన్సిస్కో యూనికార్న్ తమ కీలక విదేశీ స్టార్లందరినీ రీటైన్ చేసుకుంది. యూనికార్న్ అట్టిపెట్టుకున్న ఆటగాళ్ల జాబితాలో హారీస్ రౌఫ్, ఫిన్ అలెన్, జేక్ ఫ్రేజర్ మెక్‌గుర్క్, మాథ్యూ షార్ట్ ఉన్నారు.

కేకేఆర్ సిస్టర్ ఫ్రాంచైజీ అయిన లాస్ ఏంజెలెస్ నైట్‌రైడర్స్ విదేశీ ఆటగాళ్లు స్పెన్సర్ జాన్సన్, ఆండ్రీ రసెల్, సునీల్ నరైన్‌ను రీటైన్ చేసుకుంది.

తొలి సీజన్ ఛాంపియన్ ముంబై ఇండియన్స్ న్యూయార్క్ కీరన్ పోలార్డ్, నికోలస్ పూరన్, రషీద్ ఖాన్, ట్రెంట్ బౌల్ట్‌ను అట్టిపెట్టుకుంది.

సియాటిల్ ఓర్కాస్.. సౌతాఫ్రికా స్లార్లు హెన్రిచ్ క్లాసెన్, ర్యాన్ రికెల్టన్‌లను రీటైన్ చేసుకుంది.

టెక్సాస్ సూపర్‌కింగ్స్.. ఫాఫ్ డుప్లెసిస్, డెవాన్ కాన్వే, నూర్ అహ్మద్, మార్కస్ స్టోయినిస్‌ను రీటైన్ చేసుకుంది.

అన్ని ఫ్రాంచైజీలు తాము అట్టిపెట్టుకున్న స్వదేశీ ఆటగాళ్ల జాబితాలను ఇదివరకే ప్రకటించాయి. కాగా, యూఎస్‌ఏలో జరిగే మేజర్ లీగ్ క్రికెట్‌లో ఎంఐ న్యూయార్క్ తొలి సీజన్ (2023) విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. గతేడాది జరిగిన రెండో సీజన్‌లో స్టీవ్ స్మిత్ నేతృత్వంలోని వాషింగ్టన్ ఫ్రీడం ఛాంపియన్‌గా నిలిచింది.



# సాయిపల్లవికి ముద్దు పెట్టిన అభిమాని.. బాషా రేంజ్ ఎలివేషన్

కథానాయిక సాయిపల్లవి ఎంచుకునే కథలు వేటికవే విభిన్నంగా ఉంటాయి. ఏవి పడితే అవి చేసుకుంటూ పోకుండా ప్రాధాన్యమున్న పాత్రల్ని మాత్రమే చేసుకుంటూ వస్తోంది. ఈ క్రమంలోనే ఇటీవల తండేల్ సినిమా చేసింది. ఇందులో మరోసారి తన నటనతో కట్టిపడేసింది. ఇప్పటికే ఈ మూవీ వంద కోట్ల క్లబ్‌లో చేరింది.

సెల్ఫీ దిగాక..

ఇకపోతే తండేల్ ప్రమోషన్స్‌లో భాగంగా నిర్వహించిన ఓ ఈవెంట్‌లో జరిగిన చిన్న సంఘటనకు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. విడుదలకు ముందు జరిగిన తండేల్ జాతర ఈవెంట్‌లో ఓ మహిళా అభిమాని ఎలాగోలా సాయిపల్లవిని చేరుకుంది. తనతో సెల్ఫీ దిగిన అమ్మాయి హీరోయిన్ షేక్‌హ్యాండ్ ఇచ్చింది. దీంతో తెగ సంతోషపడిపోయిన ఆమె సాయిపల్లవి చేతికి ముద్దు పెట్టింది. ఈ వీడియో ఆలస్యంగా వెలుగులోకి రాగా సోషల్ మీడియాలో వైరలవుతోంది. బాషా సినిమాలో రజనీకాంత్ మాణిక్ బాషాగా మారిన సమయంలో తన అనుచరులంతా కూడా ఆయన చేతిని ముద్దాడుతుంటారు. ఆ సీన్‌తో సాయిపల్లవి క్లిప్‌ను పోలుస్తూ బుజ్జితల్లికి బాషా రేంజ్ ఎలివేషన్ ఇస్తున్నారు. ఇకపోతే సాయిపల్లవి ప్రస్తుతం రామాయణ సినిమాలో నటిస్తోంది. ఇందులో రణ్‌బీర్ కపూర్ హీరోగా నటిస్తున్నాడు.

# ఛావా’ సినిమా చూసి కన్నీళ్లతో ప్రేక్షకులు

బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ రష్మిక జోడీగా నటించిన చిత్రం ‘ఛావా’.. ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో ఆయన భార్యగా, మహారాణి యేసుబాయిగా  రష్మిక మందన్న నటించారు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఫిబ్రవరి 14న విడుదలైన ఈ మూవీ కేవలం రెండు రోజుల్లోనే రూ. 86 కోట్లు రాబట్టింది. 1689 సమయంలో మొఘల్ చక్రవర్తి ఔరం గజేబు మరాఠా సామ్రాజ్యంపై దండెత్తిన సమయంలో తమ రాజ్యాన్ని కాపాడుకోవడానికి వారు చూపిన ధైర్యసాహసాలను కళ్ళకు కట్టినట్లు దర్శకుడు చూపారు. ముఖ్యంగా క్లైమాక్స్ సీన్స్ చూసిన ప్రేక్షకుల కంటతడి పెట్టుకుంటున్నారు. చాలా ఎమోషనల్‌గా తమ అభిప్రాయాన్ని సోషల్‌మీడియా వేదికగా పంచుకుంటున్నారు. మూవీ చూసిన వారిలో ఎక్కువ భాగం కన్నీళ్లతోనే బయటకు వస్తున్నారు. థియేటర్‌లోనే శంభాజీ మహరాజ్‌ను గుర్తు చేసుకుంటూ కేకలు వేస్తూ తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు. అందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.





# బిగ్గెస్ట్ మైల్‌స్టోన్ చేరుకున్న ‘తండేల్’.. నాగచైతన్యకు ఫస్ట్ సినిమా

తండేల్ సినిమా మరో అరుదైన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద భారీ కలెక్షన్స్‌తో రికార్డ్ క్రియేట్ చేసింది. నాగచైతన్య, సాయిపల్లవి నటించిన ఈ చిత్రాన్ని చందు మొండేటి తెరకెక్కించారు. గీతా ఆర్ట్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మించారు. ముఖ్యంగా దేవీశ్రీ ప్రసాద్ సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సాధించిన తండేల్ సినిమా 100 కోట్ల క్లబ్‌లో చేరింది. నాగ చైతన్య కెరీర్‌లో వంద కోట్ల మొదటి చిత్రంగా నిలిచింది. తండేల్ సినిమా కేవలం 10 రోజుల్లోనే రూ. 100 కోట్ల గ్రాస్ దాటింది. ఇదే విషయాన్ని చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది.  ఫిబ్రవరి 7న థియేటర్లలో రిలీజ్ అయిన తండేల్.. మొదటి రోజు నుంచే కలెక్షన్ల స్పీడ్ చూపింది. ఈ చిత్రం %ఎణ% వెర్షన్ సినిమా విడుదలైన మొదటి రోజే లీక్ అయింది. పైరసీ ఆందోళనలు పెద్ద ఎత్తున తలెత్తాయి. అయితే అలాంటి అవాంతరాలని కూడా దాటుకొని వందకోట్ల క్లబ్‌లో చేరడం మామూలు విషయం కాదు. ఓవర్సీస్‌లో 1 మిలియన్  దాటింది. ఈ చిత్రం డొమస్టిక్ మార్కెట్లో అద్భుతంగా రాణించడమే కాకుండా, తెలుగు రాష్ట్రాల్లోని డిస్ట్రిబ్యూటర్స్‌కు లాభదాయకమైన వెంచర్ అయ్యింది. ఇప్పటికే బ్రేక్‌ఈవెన్ అయి లాభాలు తెచ్చిపెట్టింది. పద్నాలుగు నెలలు పాకిస్తాన్ జైలులో మగ్గిపోయిన 22 మంది మత్స్యకారుల వలస జీవితం ఇతివృత్తంగా తెరకెక్కించిన ‘తండేల్’ చిత్రానికి ప్రేక్షకులు క్యూ కట్టేశారు.. శ్రీకాకుళం,విజయనగరం , తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన మత్స్యకారులు పాక్ నుంచి ఎలా విడుదలయ్యారనే అంశాన్ని ఉన్నది ఉన్నట్లు సినిమాలో చూపలేదని వారు వాపోయిన విషయం తెలిసిందే.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com